

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 02-05-2026 | సంపుటి - 27 | సంచిక -340 | రూ : 4 | పేజీలు: 8


## రాష్ట్రంలో తాగునీటి సమస్య రావొద్దు..

- 20 ప్రభుత్వ శాఖలతో కీలక సమీక్షలో మంత్రి పొంగులేటి
- హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ విడుదల

2లో





# రెండు భారీ బస్ టెర్మినళ్లు

- శంషాబాద్‌లో 150 ఎకరాల్లో.. గాజులరామారంలో 100 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తాం
- గుర్తింపు ఎన్నికలు... విలీనంపై సమగ్ర కార్యాచరణతో రండి
- సంస్థ సమస్యలు 100% పరిష్కరిస్తాం.. ఒక్క డ్రైవర్‌నూ తొలగించం
- ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి
- సమ్మె కాలానికి వేతనం ఇస్తామని వెల్లడి
- కేసులు ఎత్తివేసేందుకు ఆదేశాలు

హైదరాబాద్: రాష్ట్రంలో ఆర్టీసీని బలోపేతం చేయడంతోపాటు, కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం పరిష్కరిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్టీసీ మనుగడ, గౌరవాన్ని పెంపొందించి ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు వీలుగా సమగ్ర కార్యాచరణతో ముందుకు రావాలని కార్మిక సంఘాల ప్రతినిధులకు సూచించారు.

తరువాయి 2లో



2లో

## అధ్యక్ష పీఠంపై మునీర్ కన్ను భారత్‌పై ఉగ్ర కుట్ర!

- జమ్మూకశ్మీర్‌లో భారీ ఉగ్రదాడికి పాకిస్తాన్ సైన్యం కుట్ర పన్నుతున్నట్టు నిఘా వర్గాల సమాచారం
- భారత్ ప్రతీకార దాడి చేసేలా రెచ్చగొట్టి, కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడమే అసలు లక్ష్యం
- పాక్ సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్ తన అధ్యక్ష పదవి ఆకాంక్షల కోసమే ఈ ప్లాన్ చేస్తున్నట్టు విశ్లేషణలు
- స్థానిక యువతతో దాడులు చేయించి, తర్వాత పాక్ ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు రెండంచెల వ్యూహం

## బెంగాల్ రీపోలింగ్ 15 బూత్‌లలో రేపే పోరు!

- ఎన్నికల అక్రమాలపై అందిన నివేదికలతో ఈ నిర్ణయం
- మగ్రాహట్‌లో 11, డైమండ్ హార్బర్‌లో 4 బూత్‌లలో మళ్లీ పోలింగ్
- ఫల్టా నియోజకవర్గంలోనూ 30 బూత్‌లలో రీపోలింగ్ జరిగే అవకాశం
- ఈవీఎం బటన్‌పై వచ్చిన ఫిర్యాదుతో ప్రత్యేక పరిశీలకుడి విచారణ

2లో





## పోలీస్‌శాఖలో అవినీతిని ఉపేక్షించం

- త్వరలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో
- 5 వేల ఖాళీల భర్తీకి ప్రభుత్వం సుముఖం
- డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో సీపీ ఆనంద్

2లో

## ప్రజా క్షేత్రంలో చంద్రబాబు

- కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్ ప్రారంభం
- ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- రూ.7 కోట్ల వ్యయంతో దాతల సహకారంతో ఆసుపత్రి నిర్మాణం
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్
- ప్రారంభం అనంతరం ఆసుపత్రిలోని విభాగాలను పరిశీలించిన సీఎం

2లో



## దేశంలో కొత్త శకం.. ఇక టోల్ ప్లాజాలో ఆగక్కర్లేదు!

- దేశంలో తొలి బారియర్-ఫ్రీ టోల్ ప్లాజా ప్రారంభం
- సూరత్ సమీపంలో ఆగకుండానే టోల్ చెల్లించే విధానం
- ఫాస్ట్‌ట్యాగ్, నంబర్ ప్లేట్ రీడింగ్ ద్వారా ఆటోమేటిక్‌గా వసూలు
- 2026 చివరి నాటికి దేశవ్యాప్తంగా అమలుకు కేంద్రం ప్రణాళిక
- ట్రాఫిక్ రద్దీకి చెక్, భారీగా ఇంధనం ఆదా అయ్యే అవకాశం

2లో



# దేశంలో కొత్త శకం.. ఇక టోల్ ప్లాజాలో ఆగక్కర్లేదు..!

సూరత్, మే 1 : దేశంలో టోల్ వసూళ్ల విధానంలో ఒక విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టారు. వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగకుండానే ప్రయాణించేందుకు వీలు కల్పించే భారతదేశపు మొట్టమొదటి బారియర్ ఫ్రీ టోల్ ప్లాజా కార్యకలాపాలు ప్రారంభించింది. ముంబై-ఢిల్లీ జాతీయ రహదారి (NH48)పై సూరత్ సమీపంలోని చోర్యాసి టోల్ ప్లాజా వద్ద ఈ అధునాతన వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. ఫిబ్రవరి 2 నుంచి దాదాపు రెండు నెలల పాటు విజయవంతంగా పరీక్షించిన తర్వాత దీనిని పూర్తిస్థాయిలో ప్రారంభించారు. ఈ కొత్త విధానంలో టోల్ ప్లాజాల వద్ద భౌతికంగా అడ్డంకులు (బారియర్లు) ఉండవు. మల్టీలేన్ ఫ్రీ ఫ్లో (MLFF) టెక్నాలజీ ఆధారంగా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (NHAI) దీనిని అమలు చేస్తోంది. వాహనాలు టోల్ ప్లాజా వద్దకు రాగానే, పైన ఏర్పాటు చేసిన గ్యాంట్రీలపై ఉన్న హైరిజల్యూషన్ కెమెరాలు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR) టెక్నాలజీతో వాహనం నంబర్ ప్లేట్‌ను స్కాన్ చేస్తాయి. అదే సమయంలో, RFID సెన్సార్లు ఫాస్ట్‌ట్యాగ్ వివరాలను గ్రహించి, లింక్ అయిన బ్యాంకు ఖాతా నుంచి టోల్ రుసుమును ఆటోమేటిక్‌గా మినహాయిస్తాయి. ఈ ప్రక్రియ మొత్తం వాహనం ఆగకుండానే జరిగిపోతుంది.

"ఈ బారియర్‌లెస్ టోలింగ్‌తో వాహనాన్ని ఎక్కడా ఆపాల్సిన అవసరం లేదు. వాహనం గ్యాంట్రీ కింద నుంచి వెళ్లగానే టోల్ రుసుము ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది" అని ఎన్‌హెచ్‌ఏఐ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎ.ఆర్. చిత్రాన్ని వివరించారు. ఈ వ్యవస్థ ద్వారా వాహనాలు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో కూడా టోల్ ప్లాజాను దాటి వెళ్లవచ్చు. దీనివల్ల టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ రద్దీ, పొడవైన క్యూలు తగ్గుతాయి. ఒకవేళ వాహనానికి ఫాస్ట్‌ట్యాగ్ లేకపోయినా లేదా పనిచేయకపోయినా, నంబర్ ప్లేట్ ఆధారంగా వాహనాన్ని గుర్తించి, రిజిస్టర్డ్ యజమానికి టోల్ చెల్లించమని ఎలక్ట్రానిక్ నోటీసు పంపిస్తారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించిన ప్రకారం, 2026 చివరి నాటికి దేశవ్యాప్తంగా 1,050కి పైగా టోల్ ప్లాజాలను ఏఐ ఆధారిత బారియర్‌ఫ్రీ వ్యవస్థలుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధానం వల్ల ఏటా రూ.1,500 కోట్ల ఇంధనం ఆదా అవ్వడంతో పాటు, మెరుగైన వసూళ్ల ద్వారా ప్రభుత్వానికి అదనంగా రూ.6,000 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## పోలీస్‌శాఖలో అవినీతిని ఉపేక్షించం

హైదరాబాద్: పోలీస్‌శాఖలో అవినీతి అతిపెద్ద సమస్యగా మారిందని.. దాన్ని ఉపేక్షించబోమని నూతన డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. తాను ఏసీబీలో పనిచేసినప్పుడు పోలీసుల్లో అవినీతిని గమనించానన్నారు. ఈ సమస్యపై త్వరలోనే సమీక్షించి అలాంటి అధికారులను ప్రత్యేకంగా పిలిచి మాట్లాడబోతున్నానని చెప్పారు. డీజీపీ కార్యాలయంలో శుక్రవారం శాంతిభద్రతల డీజీపీ మహేశ్‌భగవత్ నుంచి బ్యాటన్ అందుకొన్న అనంతరం కుటుంబసభ్యుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. పోలీస్‌శాఖ.. అధికారపక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా చట్టాల మేరకే నడుచుకుంటుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు శ్రుతిమించినప్పుడే పోలీసులు పిక్చర్‌లోకి వస్తారని స్పష్టం చేశారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేస్తామన్నారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో త్వరలోనే అనుబంధ అభియోగపత్రం దాఖలు చేస్తామని తెలిపారు. సమావేశంలో డీజీపీలు వి.వి.శ్రీనివాసరావు, స్వాతిలక్రా, సజ్జనర్, చారుసిన్హా, ఐజీపీలు ఎం.రమేశ్, షానవాజ్‌ఖాసిం, రమేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీవీఆనంద్ మాట్లాడారు.

**రాష్ట్రమంతటా ఏకరీతి పోలీసింగ్..**

'సైబర్ నేరాల సమస్యపై ఇప్పటికే సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనిచేస్తోంది. మ్యూల్‌ఖాతాలను పట్టుకోవడంతోపాటు పెద్దఎత్తున దర్యాప్తు చేస్తోంది. అయితే జిల్లాల్లో మాత్రం దర్యాప్తు కొరవడుతోంది. అందుకే జిల్లాల్లోనూ ఈ కేసుల్ని సులభంగా దర్యాప్తు చేసేందుకు ఏకరీతి పోలీసింగ్‌ను అమలు చేయబోతున్నాం. అలాగే మాదకద్రవ్యాల సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటాం. మరోవైపు వ్యవస్థీకృత నేరంగా మారిన మానవ అక్రమరవాణా, ఆహారకల్తీ, జంతువుల స్మగ్లింగ్.. వంటి ముఠాలను గుర్తించి కఠినంగా వ్యవహరిస్తాం. రాజధానిలోని నాలుగు కమిషనరేట్ల పరిధిలో రోజుకు 1,600 కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయి. అందుకు అనుగుణంగా రహదారులను నిర్మించడం అంత సులువు కాదు కాబట్టి ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు తొలగించడంలాంటి రోడ్‌ఇంజినీరింగ్‌పై దృష్టి సారిస్తాం. దేశవ్యాప్తంగా ఏటా 1.72లక్షల మంది మరణిస్తే.. తెలంగాణలో 7 వేల మంది చనిపోతున్నారు. రోడ్డుభద్రత కోసం ఇప్పటికే అరైవ్‌అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. అయితే హైదరాబాద్‌లో హెల్మెట్ నిబంధన అమలు చేస్తే రాష్ట్రమంతటా చేయడం లేదు. అందుకే రాష్ట్రమంతా ట్రాఫిక్ నిబంధనల్ని ఏకరీతిలో అమలు చేయబోతున్నాం. రోడ్డుభద్రతకు రాష్ట్రస్థాయిలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో ఏర్పాటు చేస్తాం.

*** పోలీస్‌శాఖ పునర్వ్యవస్థీకరణ అవసరం**

పోలీస్‌శాఖలో ఇప్పుడు 19వేల ఖాళీలున్నాయి. అయితే ఎప్పుడైనా పూర్తిస్థాయిలో రిక్రూట్‌మెంట్లు సాధ్యం కాదు. అందుకే పునర్వ్యవస్థీకరణ చేయబోతున్నాం. నక్సల్స్ సమస్య దాదాపుగా తీరిపోయిన నేపథ్యంలో అంతమంది సిబ్బందిని అక్కడ ఉంచడం సరికాదు. సిబ్బంది అవసరమైన విజిలెన్స్, ఏసీబీ, సీఐడీలాంటి విభాగాలకు సర్దుబాటు చేస్తాం. ప్రస్తుతం 5వేల ఖాళీల భర్తీకి ప్రభుత్వం సుముఖంగా ఉంది. పునర్వ్యవస్థీకరణ తర్వాత కచ్చితమైన ఖాళీల భర్తీకి ప్రభుత్వానికి నివేదిస్తాం. పోలీస్‌శాఖలో సత్సంప్రదాయాలు సన్నగిల్లుతున్నాయి. సమన్వయలోపాన్ని సరిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం' అని సీవీ ఆనంద్ చెప్పారు. మీడియా అడిగిన ప్రశ్నలపై స్పందిస్తూ.. 2010లో మావోయిస్టుల సమస్యను అంతం చేస్తామని కేంద్రం చెప్పినప్పుడు తెలంగాణ పోలీసులుగా మేం నవ్వుకున్నామని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు మావోయిస్టులు ఆయుధాలతోసహా లొంగిపోవడంతో నక్సలిజం పెరిగే అవకాశం చాలా తక్కువగా ఉందన్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై తప్పనిసరిగా పోలీస్ పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 13లక్షల సీసీ కెమెరాల్లో ప్రస్తుతం 32శాతమే పనిచేస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో కొత్తవి ఏర్పాటు చేయకున్నా.. ఉన్నవాటి మరమ్మతులకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. గోవధకు సంబంధించి ఫిర్యాదుల నమోదుకు టోల్‌ఫ్రీనంబర్ ఏర్పాటు చేస్తామన్నారు.

## అధ్యక్ష పీఠంపై మునీర్ కన్ను: భారత్‌పై ఉగ్ర కుట్ర!

న్యూఢిల్లీ/శ్రీనగర్, మే 1 : భారత గడ్డపై మరో భారీ ఉగ్రదాడికి పాకిస్థాన్ కుట్ర పన్నుతోందని, ఈసారి జమ్మూకశ్మీర్‌ను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించేందుకు సిద్ధమవుతోందని విశ్వసనీయ నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. భారత్ ను ప్రతీకార దాడులకు పురిగొల్పి, ఆ తర్వాత అమెరికా వంటి దేశాల జోక్యాన్ని కోరడం ద్వారా కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లాలనేది పాక్ పన్నాగంగా కనిపిస్తోంది. ఈ మొత్తం వ్యూహం వెనుక పాక్ సైన్యాధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ వ్యక్తిగత, రాజకీయ ఆకాంక్షలు ఉన్నాయని అధికారులు విశ్లేషిస్తున్నారు. దేశీయంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న అసిమ్ మునీర్, తన ప్రతిష్ఠను పెంచుకోవడానికి భారత్‌పై ఒక పెద్ద దాడిని ఉపయోగించుకోవాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. అమెరికాఇరాన్ మధ్య శాంతి చర్చల్లో మధ్యవర్తిగా నిలిచి అంతర్జాతీయంగా గుర్తింపు పొందాలన్న ఆయన ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో ఆయన దృష్టి మళ్లీ భారత్‌పైకి మళ్లింది. కశ్మీర్ అంశాన్ని రగిలించడం ద్వారా పాకిస్థాన్‌లో తన ఇమేజ్‌ను పెంచుకుని, భవిష్యత్తులో అధ్యక్ష పీఠాన్ని అధిరోహించాలనేది ఆయన దీర్ఘకాలిక ప్రణాళిక అని ఓ అధికారి తెలిపారు. ఇందుకోసం మునీర్ రెండంచెల వ్యూహంతో ముందుకెళుతున్నారు. మొదటి దశలో, కశ్మీర్‌లోని స్థానిక యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహించి, చిన్నచిన్న దాడులు చేయించడం ద్వారా లోయలో అశాంతిని సృష్టించడం. దీనివల్ల పర్యాటక రంగం దెబ్బతినడంతో పాటు సరిహద్దుల్లో మోహరించిన భారత భద్రతా బలగాల దృష్టిని అంతర్గత భద్రత వైపు మళ్లించవచ్చు. రెండో దశలో, ఈ అదను చూసి సరిహద్దుల్లోని లాంచ్‌ప్యాడ్‌లలో సిద్ధంగా ఉన్న పెద్ద సంఖ్యలోని పాక్ ఉగ్రవాదులను భారత్‌లోకి పంపించి, ఒక భారీ దాడికి పాల్పడటం వారి వ్యూహంలో భాగం. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడానికి పాక్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అది తమ అంతర్గత వ్యవహారమని భారత్ గట్టిగా స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో భారత్ చేత సైనిక చర్యకు ఆస్కారం కల్పించి, దానిని సాకుగా చూపి అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకునేలా చేయాలన్నదే మునీర్ అసలు లక్ష్యమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడి చేసినా ఫర్వాలేదన్న తెగింపుతో మునీర్ ఉన్నారని, ఆయనకు కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం

## బెంగాల్ రీపోలింగ్: 15 బూత్‌లలో రేపే పోరు!

కోల్‌కతా, మే 1: పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఎన్నికల అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. మగ్రాహట్ (పశ్చిమ్), డైమండ్ హార్బర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని శుక్రవారం ఆదేశించింది. పోలింగ్ రోజున ఈ కేంద్రాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని రిటర్నింగ్ అధికారులు, జనరల్ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 29న రెండో దశలో పోలింగ్ జరిగిన ఈ నియోజకవర్గాల్లో శుక్రవారమే రీపోలింగ్ జరగనుంది. రీపోలింగ్ జరగనున్న 15 బూత్‌లలో 11 మగ్రాహట్ (పశ్చిమ్) నియోజకవర్గంలో ఉండగా, మిగిలిన 4 డైమండ్ హార్బర్ పరిధిలో ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఇదే జిల్లాలోని ఫల్టా అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా దాదాపు 30 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ జరిగే అవకాశం ఉందని ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ వర్గాలు సూచిస్తున్నాయి. ఫల్టాలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పేరు, గుర్తు పక్కన ఉన్న ఈవీఎం బటన్ పనిచేయడం లేదని వచ్చిన ఫిర్యాదులపై ఈసీఐ సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈసీ నియమించిన ప్రత్యేక పరిశీలకుడు సుబ్రత్ గుప్తా స్వయంగా గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి, విచారణ జరిపారు. సుదీర్ఘ విచారణ అనంతరం, ఆయన ఫల్టాలోని 30 బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని సిఫార్సు చేసినట్లు సమాచారం. గతంలో ఫల్టా నియోజకవర్గం మొత్తం రీపోలింగ్ జరపాలని బీజేపీ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 29న పోలింగ్ జరగడానికి ముందు నుంచే ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పోలింగ్ రోజున కూడా అక్కడక్కడా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి.

## ప్రజా క్షేత్రంలో చంద్రబాబు

విజయవాడ, మే 1:కృష్ణా జిల్లా ప్రజలకు అత్యాధునిక కంటి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గుడ్లవల్లేరులో నూతనంగా నిర్మించిన ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు. తన జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రారంభోత్సవంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా పాల్గొన్నారు. దాతల సహాయంతో సుమారు రూ.7 కోట్ల వ్యయంతో ఈ ఆసుపత్రిని నిర్మించారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని పెంజేంద్ర రోడ్డులో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులతో కలిసి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అక్కడి సౌకర్యాలు, వైద్య పరికరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన ఎకరం భూమిని, నిర్మాణ ఖర్చులను దాతలైన జాస్తి సుబ్బారావు, పోలవరపు సత్యనారాయణరావు కుటుంబాలు అందించాయి. కృష్ణా జిల్లా, పరిసర ప్రాంతాల ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన కంటి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని నెలకొల్పారు. ఈ కేంద్రం ప్రారంభంతో, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని స్థానికులు భావిస్తున్నారు.



## రాష్ట్రంలో తాగునీటి సమస్య రావొద్దు

హైదరాబాద్: రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో రానున్న 45 రోజుల్లో రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది జూన్ 15 వరకు అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని భారత వాతావరణశాఖ హెచ్చరించిందన్నారు. ఈ నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై 20 ప్రభుత్వ శాఖలతో సచివాలయంలో శుక్రవారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విపత్తులశాఖ, వాతావరణశాఖ సంయుక్తంగా రూపొందించిన హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్2026ను విడుదల చేసి, మాట్లాడారు.

*** మరణాలు సంభవిస్తే తక్షణమే నష్ట పరిహారం**

'ఎక్కడైనా మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలి. హైదరాబాద్ నగరంలో డిమాండుకు అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. పంచాయతీ రాజ్, పురపాలకం, అగ్నిమాపక, వైద్య శాఖలు సమన్వయంతో పని చేయాలి. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి వీలుగా 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలు పంపాలి. ఎవరైనా మరణిస్తే తక్షణమే నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి' అని పేర్కొన్నారు.

*** తొమ్మిది జిల్లాల్లో ప్రభావం**

'నల్గొండ, మంచిర్యాల, సూర్యాపేట, పెద్దపల్లి, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మహబూబాబాద్ జిల్లాల్లో వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుంది. ఈ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాల నివారణపై ఆడిట్ చేపట్టాలి. వేడి అధికంగా ఉండే ప్రదేశాల్లో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల పాటు విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతిని అమలు చేసేలా పరిశ్రమల యాజమాన్యాలు చూడాలి. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాలు, వంటి ప్రాంతాల్లో అవసరమైన షెల్టర్లు, తాగునీరు వంటి వాటిపై స్థానిక సంస్థలు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి ఆదేశించారు.

## రెండు భారీ బస్ టెర్మినళ్లు...

హైదరాబాద్: రాష్ట్రంలో ఆర్టీసీని బలోపేతం చేయడంతోపాటు, కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం పరిష్కరిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్టీసీ మనుగడ, గౌరవాన్ని పెంపొందించి ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు వీలుగా సమగ్ర కార్యాచరణతో ముందుకు రావాలని కార్మిక సంఘాల ప్రతినిధులకు సూచించారు. వేతన సవరణ అంశాన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులు ఇటీవల చేసిన మూడ్రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లించడంతో పాటు, సమ్మె సమయంలో నమోదైన కేసులను ఎత్తివేయాలని అధికారుల్ని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం సాయంత్రం ఆర్టీసీలోని 14 కార్మిక సంఘాల నాయకులు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. ''ఇతర రాష్ట్రాలు, దూర ప్రాంత ప్రయాణికుల సౌకర్యం కోసం అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో బస్ టెర్మినళ్లు నిర్మించడానికి ఆర్టీసీకి గాజులరామారంలో 100 ఎకరాలు కేటాయించాం. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని బహదూర్‌గూడలో 150 ఎకరాలు కేటాయిస్తాం. ఆర్టీసీని సమున్నత స్థానంలో నిలపాలనే లక్ష్యంతోనే ఈ రెండు టెర్మినళ్లు నిర్మించాలని నిర్ణయించాం. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల నుంచి డిమాండ్ లేకపోయినా మేమే స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. కార్మికులు.. ఉద్యోగ భద్రతపై ఆందోళన చెందవద్దు. సంస్థలో ఒక్క డ్రైవర్‌ను కూడా తొలగించబోము. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ.8 వేల కోట్లు ఇచ్చింది. మా ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీలో బస్సుల సంఖ్యను పెంచాం. నియామకాలు చేపట్టాం. ఆదాయాన్ని ఎక్కువ చేశాం. ఆర్టీసీ సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీలో ప్రయాణికుల సంఖ్య పెరిగింది. నెలానెలా రాష్ట్ర ప్రభుత్వం చేసే చెల్లింపులతో ఆర్టీసీ ఆదాయం పెరిగింది. పని భారం పెరిగినా క్షేత్ర స్థాయి సిబ్బంది సహనంతో పని చేస్తుండడంతో తెలంగాణ ఆర్టీసీ దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలిచింది.

**ఎన్నికలపై ఆప్షన్లు ఇవ్వాలి**

ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు, విలీనంపై ఎలా ముందుకు పోవాలనే అంశంపై సంఘాల నాయకులు సమావేశమై ప్రభుత్వానికి ఆప్షన్లు ఇవ్వాలి. ఒకవేళ కార్మిక సంఘాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోతే ఏ యూనియన్‌కు ఆ యూనియన్ తమ ఆప్షన్లు ఇవ్వాలి. అందులో కామన్‌గా ఉన్న వాటికి ఆమోదం తెలిపి.. భిన్నాభిప్రాయాలు ఉన్న వాటిపై చర్చిద్దాం. డీజిల్ ఖర్చు తగ్గించడానికే ఎలక్ట్రిక్ బస్సులను ప్రోత్సహిస్తున్నాం. బస్సులు నడిపేందుకు డీజీల్‌పైన ఆర్టీసీ ఏటా రూ.2,000 కోట్లు ఖర్చు చేస్తోంది. ఆదాయం పెరగాలంటే ఖర్చు తగ్గించుకోవాలి. 1,000 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి మెట్రోతో అనుసంధానం చేస్తున్నాం. మినీ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అందివ్వాలని అనుకుంటున్నాం. రాజకీయాల ప్రభావానికి లోనైతే సంస్థకు నష్టం జరుగుతుంది. ఆర్టీసీ అప్పులపైన ఉన్న వడ్డీ భారాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం. సంస్థ బలోపేతానికి కార్మికులు సహకరించాలి.

**నేను వేరు..మీరు వేరు కాదు**

నేను వేరు, మీరు వేరు అన్న భావన నాకు ఎప్పుడూ లేదు. అందరం కలిస్తేనే ప్రభుత్వం. కార్మికులు, ఆర్టీసీ యాజమాన్యం మధ్య స్నేహ పూర్వక వాతావరణం ఉండాలి. మా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల హక్కులను కాపాడుతుంది. సంస్థ ఆగిపోతే ఊపిరిపోయినట్లే. సంస్థకు నష్టం జరిగే పనులు చేయొద్దు' అని సీఎం రేవంత్‌రెడ్డి కార్మిక సంఘాల నాయకులకు ఉద్బోధించారు. సమావేశంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి, ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్ ఠాకూర్, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు ఈదురు వెంకన్న (ఎంప్లాయీస్ యూనియన్), ఏఆర్ రెడ్డి, థామస్‌రెడ్డి (తెలంగాణ మజ్దూర్ యూనియన్), అశ్వత్థామరెడ్డి, శంకర్ (తెలంగాణ మజ్దూర్ యూనియన్ (రి)), వీరాంజనేయులు, వీఎస్.రావు (స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్), ఎస్.బాబు, పి.కమల్‌రెడ్డి, ఎండీ మౌలానా (నేషనల్ మజ్దూర్ యూనియన్), ఎంకే బోస్, బి.యాదగిరి (కార్మిక పరిషత్), జి.అబ్రహం, మొగుళ్ల రాజిరెడ్డి (స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్), రాజిరెడ్డి, బి.యాదయ్య (స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (రి)), బి.మునిరాములు, కె.యాదయ్య (బహుజన కార్మిక యూనియన్), కె.సత్యనారాయణ, ఎండీ అక్బర్ అలీ (ఆర్టీసీ వర్కర్స్ యూనియన్), కె.మనోహర్‌రావు, ఈ.స్వామి కుమార్ (కార్మిక సంఘ్), పున్న హరికిషన్, గోవింద్ (సామాజిక తెలంగాణ మజ్దూర్ యూనియన్), డి.వి.కె.రావు, కె.హనుమంతు ముదిరాజ్ (తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్), దువ్వాసీ యాదయ్య, సుద్దాల సురేష్ (బహుజన్ వర్కర్స్ యూనియన్) తదితరులు పాల్గొన్నారు. కేసీఆర్ హయాంలో 2019లో ఆర్టీసీ ఉద్యోగులు, సంఘాల నాయకులపై నమోదైన కేసులనూ ఎత్తివేసేందుకు సీఎం అంగీకరించారని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న ఓ ప్రకటనలో తెలిపారు.

# బేతోలులో ఘనంగా 140 వ మేడే కార్మిక వర్గం దినోత్సవం



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు బేతోలు గ్రామంలో సిఐటియు నాయకులు షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో 140 వ మేడే కార్యక్రమంలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా జరుపుకున్నారు. షేక్ యూసుఫ్ సిఐటియు జెండాను ఎగరేసి ఈ సందర్భంగా కష్టాన్ని నమ్ముకుని పనిచేసే ప్రతి ఒక్కరికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వార్డు ఇన్చార్జి ఎండి రజాక్, షేక్ ఖాదర్ బాబా, గంగుల శ్రీను, షేక్ జావిద్, ఏనుగంటి వెంకన్న, గంగుల రాములు, షేక్ బాబుమియా, షేక్ ఖాజా, ఏనుగంటి రాములు, షేక్ హిమాయత్తుల, షేక్ ఇమ్రాన్, సందనబోయిన పాపయ్య, షేక్ రాజాలీమియా, షేక్ అజీజ్, కన్నెబోయిన బిచ్చం, షేక్ రఫీ, గుండె పెల్లి మల్లయ్య, షేక్ ఆశు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటా

*** ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



ప్రజా స్ఫూర్తి, సూర్యాపేట: ప్రజలు తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. దామన్న కుమారుడిగా సూర్యాపేట నియోజకవర్గం ప్రజలు ప్రతి గ్రామంలో తనకు ఘన స్వాగతం పలుకుతున్నారని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మే డే సందర్భంగా సూర్యాపేట పట్టణంలో పలు ప్రాంతాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మేడే సందర్భంగా పలు ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాలు, ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఎలక్ట్రిసిటీ మెడికల్ అసోసియేషన్ ఆర్టిసి కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో పాల్గొని మాట్లాడుతూ పలు సంఘాలు తనను గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారని, వారు తనపై వుంచిన బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 25న దళిత క్రిస్టియన్ల మహాసదస్సు




నల్లగొండ, ప్రజా స్ఫూర్తి : దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా క్రిస్టియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 24న సుప్రీంకోర్టు దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా వర్తించదు అని కమిషన్ తీర్పునిస్తే ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ పట్టించుకోలేదని ఖండించలేదనిరాజకీయ పార్టీలకు ఓట్లు తప్ప దళితుల హక్కులు పట్టవు అన్నారు. ఏప్రిల్ 26న మందకృష్ణ మాదిగ ముందుకు వచ్చి దళిత క్రిస్టియన్లకు మద్దతు ఇచ్చారన్నారు. కమిషన్ ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి విరుద్ధమని తెలిపారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని రెండు తెలుగు రాష్ట్రాలలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. మే 25న చలో నల్లగొండ పేరుతో ఉద్యమం ప్రారంభించి సదస్సు నిర్వహించి విజయవంతం చేస్తామన్నారు. ఈ సదస్సుకు దళిత క్రిస్టియన్లు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా కన్వీనర్ డేవిడ్ రాజు, వైస్ ప్రెసిడెంట్ మోజస్, సమర్ప ప్రవీణ్ కుమార్, బాలరాజు ఆనందమై, లింగయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డిపోలో ఘనంగా మే డే వేడుకలు



మెడిపల్లి, ప్రజాస్ఫూర్తి : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద ఘనంగా జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధనలో ఐక్యతే ప్రధాన బలం అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు సంఘటితంగా పోరాడితేనే తమ హక్కులను కాపాడుకోగలరని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేతనాలు, ఉద్యోగ భద్రత, పని పరిస్థితుల మెరుగుదల వంటి అంశాలను ప్రస్తావించారు. ప్రభుత్వం కార్మికులకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు, యూనియన్ సభ్యులు పాల్గొని కార్మిక ఐక్యతను చాటిచెప్పారు. అనంతరం కార్మిక నాయకులు కార్మిక ఉద్యమ చరిత్ర, మే డే ప్రాముఖ్యతపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ధనంజయ్, పరమేష్, కృష్ణ, ఎంఎస్ నారాయణ, కాంత రావు, ఎం శ్రీనివాస్, డిఎన్ రెడ్డి, బాలయ్య, బాలాకృష్ణ, ఏఐటీయూసి నాయకులు రమేష్, సిపిఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్, ప్రమీల, మాధవి, మహాలక్ష్మి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు




భువనగిరి, ప్రజాస్ఫూర్తి : కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మే డే వేడుకలకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమాన్ని నిర్ధారించడానికి కార్మిక చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడం యొక్క ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు. ఐటీఐ, ఏటీసీ శిక్షణా కార్యక్రమాల కింద, యువతలో నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహిస్తూ, శిక్షణార్థులకు యూనిఫాం మద్దతుతో పాటు నెలకు ₹2000 స్టైఫండ్ అందిస్తున్నారన్నారు. జిల్లా ఉపాధి కార్యాలయం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, వృత్తి మార్గదర్శకత్వం కల్పించడంలో చురుకుగా పనిచేస్తోందన్నారు. నైపుణ్యం గల కార్మికులకు విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన టామ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ)పై అవగాహన కల్పించారు. అధికారులు కార్మిక శాఖ యొక్క వివిధ సంక్షేమ పథకాలను, ముఖ్యంగా భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల కోసం ఉద్దేశించిన వాటిని వివరించారు. అలాగే, సామాజిక భద్రతా ప్రయోజనాలను పొందడానికి లేబర్ కార్డ్ నమోదు చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖులు కార్మికులను ప్రోత్సహించారు మరియు వారి సంక్షేమం, అభివృద్ధికి నిరంతర మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, క్రీడా, యువజన శాఖ అధికారి ధనంజనేయులు, జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి, ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, ఈఎస్ఐ డాక్టర్, సహాయ కార్మిక అధికారి, హరికృష్ణ, ఐటీఐ ప్రిన్సిపాల్, ఐఎన్‌టీయూసీ మరియు ఎలక్ట్రీషియన్ యూనియన్ భువనగిరి, ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు.

# భద్రాద్రిలో రెపరెపలాడిన 'ఎర్రజెండా'

*** చికాగో వీరుల త్యాగఫలం కార్మిక వర్గానికి దిక్సూచి: సాబీర్‌పాషా**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా 141వ మేడే ఉత్సవాలను శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎర్ర జెండాలను ఎగురవేసి కార్మికుల ఐక్యతను చాటిచెప్పారు. సిపిఐ, ఏఐటీయూసీ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లు, హమాలీ అడ్డలు, ఆటో స్టాండ్‌లు, భవన నిర్మాణ కార్మిక క్షేత్రాలు, యూనియన్, పార్టీ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఎరజెండాను ఎగురవేశారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్లో నిర్వహించిన భారీ ప్రదర్శన అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్‌పాషా మాట్లాడుతూ చికాగో వీరుల త్యాగఫలం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి అని, నాడు ఎనిమిది గంటల పనిదినం కోసం ప్రాణాలర్పించిన వారి స్ఫూర్తితో హక్కుల రక్షణకు సమరశీల పోరాటాలు సాగించాలని సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, ఎస్ కె ఫహీమ్, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, రాంచందర్, పోలమూరి శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ధనలక్ష్మి, కూరపాటి సుధాకర్, ధర్మరాజు, జహీర్, షాహీన్, మద్దాల హరిత, దాసరి శ్రీనివాస్, అస్మత్, ఏ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

*** మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం: లిక్కి బాలరాజు**

ఐక్యత ఉద్యమాల ద్వారా కార్మిక మెడలకు ఉరితాడు వంటి లేబర్ కోడ్‌ల రద్దుకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఎం కొత్తగూడెం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు పిలుపునిచ్చారు. పాత కొత్తగూడెం హనుమాన్ బస్తి, కొమరం భీం కాలనీ, ప్రగతి నగర్, కూలీలైన్, మధుర బస్తి ప్రాంతాలలో జెండావిష్కరణ చేసి మేడే సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కుల రక్షణకై మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్, జునుమాల నగేష్, ఆలేటి శ్రీను, నాగకృష్ణ, హరిక్రిష్ణ, కేహెచ్ ప్రసాద్, ఎం.ఎస్. ప్రకాష్, రమేష్‌బాబు, లింగయ్య, శైలజ, కొలిపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

**– 16వ డివిజన్‌లో...**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో మేడే సందర్భంగా కార్పొరేటర్ మునిగడప పద్మ సీనియర్ మహిళలతో కలిసి మేడే జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునగడప వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు బయన్న ఈశ్వరమ్మ, ముద్దం మార్తమ్మ, ఫాతిమాభి, రామ్ రాకేష్, వాసం బాబు, మేడిపల్లి అశోక్, సలీం, అక్బర్, కోటేశ్వరి, రామ్ రాధా, సంపత్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

*** కార్మికుల హక్కుల కోసం పోరాడాలి: సారంగపాణి**

ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ 140వ మే డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి ఎన్. సంజీవ్ అధ్యక్షతన జరిగిన సభలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కె. సారంగపాణి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో బి వెంకటమ్మ, కాపు కృష్ణ, కర్రి వాసు, మోత్కూరి మల్లికార్జునరావు, రాధా, గౌని నాగేశ్వరరావు, కరుణ నాగలక్ష్మి, శరత్, అవినాష్, కృష్ణా, నరసింహ, భగవాన్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ ల రద్దు కై ఉద్యమిద్దాం

*** 140 వ మేడే సందర్బంగా ఐఎఫ్టియు పిలుపు.**




మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : 8 గంటల పని దినం, 30 వేల రూపాయల కనీస వేతనం, ప్రభుత్వ రంగంలో పని చేస్తున్నకాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలనే ప్రధాన డిమాండ్లతో కార్మికులు 140 వ మేడే నిర్వహించాలని ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో ఐఎఫ్టియు అధ్వర్యంలో దొరన నగర్ సామ పూలక నగర్ బట్టు అంజయ్య నగర్ మాధవ్ అన్న నగర్ పైలవాసుదేవరావు నగర్ గోపాలపురం ప్రగతి నగర్ వెంకటేశ్వర రైస్ మిల్ శ్రీరామ రైస్ మిల్ మిల్ డ్రైవర్స్ పెట్రోల్ బంక్ వర్కర్స్ యూనియన్ ఆల్ డీజిల్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 15 సెంటర్ లలో జెండాలను ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ నుండి సూర్య థియేటర్ ముకుంద టాకీస్ అండర్ బ్రిడ్జి గవర్నమెంట్ హాస్పిటల్ నెహ్రూ సెంటర్ మీదుగా శ్రీనివాస్ టాకీస్ వరకు అరుణోదయ డప్పు కోలాటం కళాకారులతోభారీ ర్యాలీ నిర్వహించారు. మేడే సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ హలవత్ లింగన్న ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ లు మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమెరికా చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం ఎందరో వీరుల ప్రాణ త్యాగం చేశారని వారు చేసిన పోరాట ఫలితంగా ఆరోజు నుండి మన దేశంలో అనేక కార్మిక హక్కులు సాధించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామ పాపయ్య, బట్టు చైతన్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు యండి జబ్బర్, జిల్లా నాయకులు నూకల మురళి, తెలబోయిన కృష్ణ, అల్లి ఏకాంబరం, కట్ల నాగరాజు, సురేష్, కోడి లింగయ్య, గుండెల కృష్ణ, ధర్మారపు ముత్తయ్య, కందుకూరి శ్రీను, కుక్కమూడి యాకయ్య, అనిత, కల్పన, మునిత, ఉపేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

*** సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మటూరి బాలరాజు**

వలిగొండ, ప్రజాస్ఫూర్తి: కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి విధానాలను ఎండగడుదామని నాటి అమరుల స్ఫూర్తితో మేడే సందర్భంగా హక్కుల రక్షణకై పోరాడుదామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల వ్యాప్తంగా మేడే సందర్భంగా వలిగొండ మండల కేంద్రం వలిగొండ పట్టణం, సిపిఎం కార్యాలయంతో పాటు, మొగిలి పాక, తుర్కపల్లి, గొల్నేపల్లి, పహిల్వాన్ పురం, టేకుల సోమారం, సంగం, దాసి రెడ్డిగూడెం, గ్రామాల్లో జండావిష్కరణలు జరిగాయి. మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం వద్ద మేడేను పురస్కరించుకొని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ కార్మికులకు హక్కులు, అవకాశాలు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు, కార్మికులు, కర్షకులు బిజెపి పాలనపై తిరగబడి వారి విధానాలను ఎండగట్టాలని మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, మెరుగు వెంకటేశం, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, పార్టీ మండల కమిటీ సభ్యులు మొగిలి పాక గోపాల్, కల్కూరి రామచంద్రర్, చీర్క శ్రీశైలం రెడ్డి, కల్కూరి ముత్యాలు, దుబ్బ లింగం, కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య, బూడిద మనమ్మ, నాయకులు దొడ్డి బిక్షపతి, శీలం ఇందిర, కర్నాటి మత్స్యారాణి, కొందూరు సత్తయ్య, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు బొడ్డు పల్లి బిక్షపతి, పలుసం స్వామి, గుండెపురి నరసింహ, చేగూరి నగేష్, కొమ్ము స్వామి, గంగాపురం కిష్టయ్య, నాయ కులు సల్ల ఐలయ్య, సాయి రెడ్డి, రాధారపు మల్లేశం, తుమ్మల నర్సిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ధనంజయ, జక్క రాఘవరెడ్డి, గంగాపురం వెంకటేశం, నరేందర్, నరసింహ, నకిరేకంటి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తర్వాత గ్యాస్ ధర పెంపు ప్రజలను మోసగించడమే: ఉత్తమ్

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ ధర పెంచడంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో హోటళ్లు, కేఫ్‌లు, రెస్టరంట్లు, వీధి వ్యాపారులపై పెను ప్రభావం పడుతోందన్నారు. అంతిమంగా సామాన్యుడిపై పెనుభారం పడుతోందని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత గ్యాస్ ధర పెంపు సామాన్యులను మోసగించడమే అని ఆరోపించారు. కేంద్రం తక్షణమే స్పందించి.. ధరల పెంపు నిర్ణయం ఉపసంహరించుకోవాలని కోరారు.

# భీమా తో కార్మికులకు ధీమా

*** జిల్లా ప్రధాన న్యాయమూర్తి**



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్ట్ ప్రాంగణంలో భవన నిర్మాణ రంగ కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి కార్మికుడు కార్మిక శాఖ ఆధ్వర్యంలో భీమా చేయించుకుని ధీమాగా బతకాలన్నారు. దీనికి గాను 5 సంవత్సరాల భీమా కు కేవలం 110 రూపాయలు మాత్రమే కార్మిక శాఖ కు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. కార్మికులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి షాలిని షాకెల్లి మాట్లాడుతూ ఈ నిర్మాణ కార్మిక గుర్తింపు కార్డుల ద్వారా కార్మికులకు ప్రమాద బీమా, ఆరోగ్య సహాయం, పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం వంటి ప్రయోజనాలు అందుతాయని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో, పని ప్రదేశాల్లో కార్మికుల వద్దకు స్వయంగా వెళ్లి, వారిని రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సిద్ధం చేసి, కార్డులు పొందేలా చేసిన వాలంటీర్ల కృషి అభినందనీయమన్నారు. కార్మికులకు అవగాహన కల్పించిన పారా లీగల్ వాలంటీర్లను జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడాల సత్య నారాయణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ, పలువురు పారా లీగల్ వాలంటీర్స్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ కార్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

వలిగొండ, ప్రజాస్ఫూర్తి : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ కార్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొదటగా యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్మికుల హక్కులు, సంక్షేమం, ఐక్యత గురించి ప్రసంగించారు. కార్మికుల కష్టాన్ని గుర్తిస్తూ, వారి సంక్షేమానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, కార్మికులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సభ్యులు, స్థానిక కార్మికులు పాల్గొన్నారు.

# బాల భరోసా'తో చిన్నారుల భవిష్యత్తుకు భరోసా

**: కలెక్టర్ అంకిత్**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా స్థాయి 'బాల భరోసా' కార్యక్రమం జె. స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ అంకిత్ పాల్గొని 05 సంవత్సరాల చిన్నారుల ఆరోగ్య లోపాలను ముందుగానే గుర్తించడం లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని 2061 అంగన్వాడి కేంద్రాల ద్వారా 60 వేల మంది చిన్నారులపై న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ నిర్వహించినట్లు స్వర్ణలత చెప్పారు. అభివృద్ధిలో లోపాలు ఉన్న పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ కేంద్రాన్ని పరిశీలించి సూచనలు జారీ చేశారు. 'బేటీ బచావో'లో భాగంగా 'భేటీ జన్మోత్సవ్' నిర్వహించి ఆడశిశువులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. ప్రతాప్, డా. వినోద్, నాగభూషణం, పి. సంపత్, లక్ష్మి ప్రసన్న, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నస్తీపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మెదక్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని నస్తీపూర్ గ్రామంలో సంగారెడ్డి జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సర్పంచ్ ప్రమీల సాయిలు చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీల సాయిలు మాట్లాడుతూ రైతులు తాము కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర తో వెంటనే డబ్బు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అన్నారు. గ్రామ రైతుల చెంతనే కొనుగోలు కేంద్రం ఉండటం వల్ల ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యాదయ్య, వార్డు సభ్యులు ఎల్లమ్మ, దశరథ, కళ్యాణ్ రాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, విఓఎ ప్రవీణ్, లక్ష్మణ్, కృష్ణ, స్వామి, రైతులు పాల్గొన్నారు..

## కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిందే మేడే

* **కార్మిక నాయకులు, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిందే మేడే అని కార్మిక నాయకులు, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక వదలోని ఆంధ్ర పాలిమర్స్ నందు నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బిఆర్ఎస్ కార్మిక విభాగం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యమత్యంగా ఉంటూ తమ హక్కులను కాపాడుకుంటూ పరిశ్రమల అభివృద్ధికి తోడ్పాటుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.రసూల్, ఉపాధ్యక్షులు డిఎంసి రమేష్, జాయింట్ సెక్రటరీ పి.రవి కిరణ్, ఆర్గనైజర్ డి. జోగ రావు, ట్రెజరర్ ఎన్.శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి, రమణా మెస్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

: **ఎమ్మెల్యే జీఎస్సార్**



భూపాలపల్లి, ప్రజాస్ఫూర్తి : కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మే డే సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఐడీఓసీలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు కార్మికులే వెన్నెముక అని పేర్కొన్నారు. వారి శ్రమ ఫలితంగానే అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమైందని, వారి సేవలను గుర్తించి గౌరవించడం అందరి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ, కార్మిక, ఉపాధి శాఖ అధికారులు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడుదాం

: **మోకు కనకారెడ్డి..**



జనగామ,ప్రజాస్ఫూర్తి: మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్‌లు రద్దు అయ్యేంత వరకు ఉద్యమాలు నిర్వహించాలని సీపీఎం, సీఐటీయూ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణలు నిర్వహించి, అనంతరం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి, ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ల ఏర్పాటుకు అడ్డంకులు సృష్టిస్తూ, సమ్మె హక్కును కూడా ప్రశ్నార్థకంగా మార్చారని ఆరోపించారు.కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చిన నాయకులు, మేడే వారోత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో కార్మికులు భారీగా పాల్గొనాలని కోరారు. మే 7న జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**: మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి**



జనగామ, (ప్రజాస్ఫూర్తి): ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజారెడ్డి ఎర్రజెండాను ఎగురవేసి బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం వ్యవసాయ మార్కెట్, లేబర్ అడ్డా, గ్రీన్ మార్కెట్ హమాలి యూనియన్ కార్యాలయం, సిపిఐ జిల్లా కార్యాలయం సహా జిల్లా కేంద్రం లోని 20 ప్రాంతాల్లో జెండాలు ఎగురవేశారు. భారీ ర్యాలీ నిర్వహించి బస్సు డిపోలో టీజీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరించారు. ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాజారెడ్డి మాట్లాడుతూగత 140 సంవత్సరాలుగా అమలులో ఉన్న కార్మిక హక్కులను బలహీనపరిచేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను కార్మిక వర్గం వ్యతిరేకిస్తున్నదన్నారు. ఈ కోడ్స్ రద్దు అయ్యే వరకు కార్మికులు ఏకమై ఉద్యమించాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు, సిపిఐ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, హమాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఘన వీడ్కోలు




భూపాలపల్లి, ప్రజాస్ఫూర్తి : 23 ఏండ్ల సుదీర్ఘ న్యాయ సేవలను పూర్తి చేసుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్‌బాబు గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పలువురు న్యాయమూర్తులు హాజరై రమేష్‌బాబు సేవలను కొనియాడారు. 2003లో న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌బాబు రాష్ట్ర న్యాయవ్యవస్థలో వివిధ ఉన్నత హోదాల్లో సేవలందించారు. న్యాయపరమైన కట్టుదిట్టమైన తీర్పులతో పాటు మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తిగా ఆయనను పలువురు అభివర్ణించారు.ఈ సందర్భంగా పలువురు జడ్జీలు, న్యాయవాదులు మాట్లాడుతూ రమేష్‌బాబు సేవలు న్యాయవ్యవస్థకు ఆదర్శమని పేర్కొన్నారు. విశ్రాంత జీవితంలో కూడా సమాజ సేవలో కొనసాగాలని జడ్జి కుమార్తె చిట్టూరి వైష్ణవి ఆకాంక్ష వ్యక్తం చేశారు. అనంతరం జడ్జి దంపతులను శాలువాలు, స్మారక చిహ్నాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్జి సతీమణి అనంతలక్ష్మి, ములుగు ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్యచంద్రకళ, వరంగల్ ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ, వరంగల్ ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి జే. మైత్రేయి, విశ్రాంత న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ జడ్జి టి. కన్హయ్యలాల్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్‌కుమార్ నాయక్, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరు సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో శుక్రవారం మేడే ఉత్సవాలను స్థానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ జరిపి మేడే విశిష్టతను వివరించారు. అనంతరం పలువురు ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడుతూ చికాగో నగరంలో 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కార్మికులు చేసిన పోరాటం విజయవంతం కావడానికి ఎంతో మంది కార్మికులు అమరుల య్యి తమ జీవితాన్ని త్యాగం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కార్డులను రద్దు చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాలకు స్వస్తి పలికి ప్రతి ఒక్కరిని పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికి పీఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యుటీ బోనస్ చట్టాలపై ఉన్న శ్రీ లింగం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ మోహినుద్దీన్, కార్మిక నాయకులు సుంకిశాల వెంకన్న,, శంబిరెడ్డి, జమాలుద్దీన్, సహదేవ్, గౌస్, పెరికనరసింహ, శంకర్, బొజ్జ నాగరాజు, జీడిమెట్ల యాదయ్య,జి కిరణ్, గట్టు శంకర్, శాంతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

: **మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి**




జనగామ, (ప్రజాస్ఫూర్తి): ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజారెడ్డి ఎర్రజెండాను ఎగురవేసి బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం వ్యవసాయ మార్కెట్, లేబర్ అడ్డా, గ్రీన్ మార్కెట్ హమాలి యూనియన్ కార్యాలయం, సిపిఐ జిల్లా కార్యాలయం సహా జిల్లా కేంద్రం లోని 20 ప్రాంతాల్లో జెండాలు ఎగురవేశారు. భారీ ర్యాలీ నిర్వహించి బస్సు డిపోలో టీజీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరించారు. ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాజారెడ్డి మాట్లాడుతూ, 8 గంటల పనిదినం కోసం కార్మికులు చేసిన పోరాట ఫలితంగానే 1886 మే 1న అమెరికా చికాగోలో జరిగిన ఘటనల తర్వాత ఈ హక్కు సాధ్యమైందని గుర్తుచేశారు. గత 140 సంవత్సరాలుగా అమలులో ఉన్న కార్మిక హక్కులను బలహీనపరిచేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను కార్మిక వర్గం వ్యతిరేకిస్తున్నదన్నారు. ఈ కోడ్స్ రద్దు అయ్యే వరకు కార్మికులు ఏకమై ఉద్యమించాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు, సిపిఐ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, హమాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

* **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ,ప్రజాస్ఫూర్తి: కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన మేడే వేడుకలు - 2026 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, సమాజ అభివృద్ధికి కార్మికుల సంక్షేమం పునాదిగా ఉంటుందని అన్నారు. కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్మికులకు సబ్సిడీలు, బీమా వంటి సదుపాయాలను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు కార్మిక సంక్షేమంపై ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్మికుల కార్యక్రమాల నివేదిక పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

## నేటి నియోజకవర్గం స్థాయి సభలను విజయవంతం చేయాలి

* **జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



రంగారెడ్డి జిల్లా, ప్రజాస్ఫూర్తి : మే 2న నిర్వహించే నియోజకవర్గం స్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గం స్థాయి సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ సూచన మేరకు, జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పాఠశాల/మండల కార్యలయం/బహిరంగ ప్రదేశం/ ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు మండల స్థాయి సభలను ప్రారంభించాలని, నియోజకవర్గం స్థాయి సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, నియోజకవర్గం స్థాయి సభలలో ఆర్డీఓలు, తహశీల్దార్, ఎంపిడిఓ, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్, ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, వేసవి కాలం అయినందున త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గం స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి నియోజకవర్గం స్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సిపిఓ సౌమ్య, జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే , వైశాఖ బుద్ధ పౌర్ణమి జయంతి ఉత్సావాలు



మెదక్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామంలో అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో వైశాఖ పౌర్ణమి బుద్ధ పౌర్ణమి మేడే కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. చంద్రయ్య విచ్చేసి మేడే బుద్ధ జయంతి లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దళిత రత్న సాయమోళ్ల నర్సింగ్ రాజ్, రాష్ట్ర ఉపా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ బేగరి శ్రీహరి, ఉప సర్పంచ్ అందూర్ శంకర్, వార్డ్ సభ్యులు సంతోష, రమేష్, మాజీ వార్డ్ సభ్యులు సుంచు శ్రీనివాస్, గ్రామ మాజీ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు కృష్ణ ముత్యాలు, దుర్గయ్య, నాయకులు ,కిష్టయ్య ,సుభాష్, నర్సిములు, జైపాల్, చింటూ, ఆచూత్, శాన్విక, రాజనువిక , లోకేష్‌మాస్ శంకరయ్య నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లు, పరిశుభ్రతపై కట్టుదిట్టమైన చర్యలు

* **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, ప్రజాస్ఫూర్తి,: స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచడంతో పాటు పట్టణ పరిశుభ్రతను మెరుగు పరచడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పట్టణంలోని 18 వార్డుల్లో ప్రత్యేక పర్యవేక్షణ తో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి రోజు ఉదయం 5 నుంచి 8 గంటల వరకు రోడ్ల శుభ్రత, ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య వాహనాలకు గూగుల్ రూట్ మ్యాప్ సిద్ధం చేసి, పనులను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. పన్నుల వసూళ్లలో పెండింగ్ బకాయిలను వెంటనే వసూలు చేయాలని, ముఖ్యంగా వాణిజ్య ప్రకటనల హోర్డింగ్స్‌పై పన్నులు తప్పని సరిగా వసూలు చేయాలని ఆదేశించారు. ట్రేడ్ లైసెన్సులపై సర్వే నిర్వహించి 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని సూచించారు. నీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బిల్డింగ్ అనుమతుల్లో సుప్రీం కోర్టు మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ కింద 25 శాతం రాయితీ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ తాటికొండ వినయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న రోడ్లు, కాలువలు, మార్కెట్, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్, శానిటరీ, పట్టణ ప్రణాళిక తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## జన్నారంలో ఘనంగా మే డే "అంతర్జాతీయ కార్మిక దినోత్సవం " వేడుకలు



ప్రజాస్ఫూర్తి, జన్నారం : జన్నారం మండల కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే డే' వేడుకలను హమాలీ సంఘం, సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ను పురస్కరించుకొని మండల కేంద్రంలో సీపీఎం పార్టీ,హమాలీ సంఘం ఆధ్వర్యంలో వేరు వేరుగా కార్మిక సంఘ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం,ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో అమరవీరులు చేసిన త్యాగాలను నాయకులు స్మరించుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సవరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని, హమాలీలు,భవన నిర్మాణ కార్మికులు,అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నాయని నాయకులు విమర్శించారు. కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు, సీపీఎం మండల కార్యదర్శి, పార్టీ శ్రేణులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు లక్ష్యం

* మోర శ్రీకాంత్ ముదిరాజ్



మల్కాజ్గిరి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం" పథకం కింద, బలరాం నగర్ డివిజన్‌లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమగ్ర గృహ సర్వే నిర్వహించారు. పార్టీలకు అతీతంగా, అర్హులైన ప్రతి ఇల్లు లేని పేద కుటుంబానికి ఇల్లు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని అర్హులైన పేదలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న (ఐదు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఈ సర్వే చేపట్టడమైందన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా, నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ సాయం అందేలా చూడటం. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ముదిరాజ్ లక్ష్మీపతి నిజపురం శోభన్ బాబు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ నివాసాలు కోల్పోయినవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

: రంగనాథ్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువుల పునరుద్ధరణలో నివాసాలు కోల్పోయిన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించాలని నిర్ణయించిందని వెల్లడించారు. మాదాపూర్ సున్నం చెరువు, ఉప్పల్ రామంతపూర్ చెరువు బాధితులతో సమావేశం సందర్భంగా రంగనాథ్ ఈ విషయాలు తెలిపారు. బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. చెరువుల పరిధిలో గుడిసెలు ఉన్నాయని, వాటిలో ఎంత మంది నివసిస్తున్నారో వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాల వివరాలను రంగనాథ్ అడిగి తెలుసుకున్నారు. స్పష్టమైన ఆధారాలతో జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## నాడు మేము చెప్పిందే ఇప్పుడు నిజమైంది



హైదరాబాద్: హ్యామ్ రోడ్లకు సంబంధించి కుంభకోణం జరుగుతోందని తాము చెప్పింది నిజం అవుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు అన్నారు. హ్యామ్ రోడ్ల స్కామ్‌ను అసెంబ్లీ సమావేశాల సమయంలో బయటపెడితే.... టెండర్లు తెరవకముందే జోస్యం చెబుతున్నారా..? అని నాడు విమర్శించారని గుర్తు చేశారు. ఇప్పుడు టెండర్లు తెరిచారని... సగటున 25 శాతం ఎక్సెస్ వెళ్లాయని ఆయన చెప్పారు. పంచాయతీరాజ్ శాఖలోని 17, ఆర్ అండ్ బీ శాఖలోని 34 టెండర్లు ఎక్సెస్ వెళ్లాయని.. ఆర్ అండ్ బీ కంటే పీఆర్‌లో రెండు శాతం ఎక్కువ ఉందని తెలిపారు. ఒక టెండర్ ఏకంగా 75 శాతం ఎక్సెస్ వేశారని చెప్పారు. ఆర్ అండ్ బీలో రూ.11 వేల కోట్లతో టెండర్ పిలిస్తే దాదాపు రూ.15 వేల కోట్లు అవుతోందని, పీఆర్‌లో రూ. 6 వేల కోట్లతో టెండర్ పిలిస్తే.. దాదాపు 8 వేల కోట్లు అవుతోందని అన్నారు. రెండు శాఖలు కలిపితే.. రాష్ట్ర ఖజానాకు రూ.5000 కోట్ల అదనపు భారం పడుతుందని హరీశ్ రావు తెలిపారు. జాతీయ రహదార్లకు టెండర్లు పిలిస్తే 25 శాతం లెస్ వెళ్తాయని... హ్యామ్ రోడ్లలో 25 శాతం ఎక్సెస్ వెళ్తున్నాయని ఆక్షేపించారు.

# మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దు కోసం కార్మిక వర్గం ఐక్యతతో పోరాటం చేయాలి

* రూరల్ సీపీఎం మండల పార్టీ కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి కార్మిక వర్గానికి పిలుపు



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి;మాదాపురంలో మేడే 140 జయంతి ఉత్సవాలు భారీ ప్రదర్శన జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది కార్యక్రమానికి సిపిఎం మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి బ్రహ్మం, ఆరూరి శ్రీను జెండాలు ఎగురవేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంపటి రమేష్, కుమిరెల్లి, పాపిరెడ్డి ,బొమ్మకంటి వీరన్న, బంటు అంజయ్య, నూకల రమేష్ , వెంపటి యాకన్న, కందుల సమ్మయ్య, పేరం వెంకన్న, దుడ్డేల మల్లయ్య మిగతా కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. సింగారం గ్రామంలో సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో మే డే 140 ఆవిర్భావ వేడుకల్ని ఘనంగా నిర్వహించి గంగుల వెంకన్న జండా ఎగిరేసినారు. కార్యక్రమానికి రూరల్ మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొన్నారు. మరియు గ్రామ కార్మిక వర్గం చొప్పారపు లక్ష్మయ్య సుందరబోయిన వెంకటేశ్వర్లు జక్కుల మల్లేష్ చలమల్ల ఉపేందర్ చిట్ల రామ్మూర్తి దొంతర పోయిన యాకన్న నాని సంపత్ సోమ నరసయ్య శ్రీను యాకన్న ప్రశాంత్ నాగయ్య యాకయ్య దర్శనం లక్ష్మయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.








ప్రజాస్ఫూర్తి, కాప్ర: కుషాయిగూడ బస్టాండ్ లో 54 అడుగుల వీరాంజనేయుడు కొలువుదీరారు. శుక్రవారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపనలో భక్తి పరవశం నెలకొంది. స్వామిని చూస్తూ కాషాయ జెండాలతో యువత చేసిన 'జై హనుమాన్' నినాదాలు మిన్నంటాయి. రామ నామ స్మరణతో కుషాయిగూడ ప్రాంతం మార్మోగింది. ఆంజనేయుడి భారీ విగ్రహం ఆధ్యాత్మిక శోభను పంచుతూ భక్తులకు కనువిందు చేస్తోంది. ప్రతిష్టాపన కార్యక్రమానికి వేద పండితులు దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ చిట్టి రామకుమార్ శర్మ, వేద పండితులు ప్రతిష్టాపన ఆచార్యులు బ్రహ్మశ్రీ నిష్ఠల రామకృష్ణ శర్మ, శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, శ్రీరామ సేవా తత్పరులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త జ్యోతిష్య పండితులు స్త్రీ సౌమిత్రి వేణుగోపాలాచార్యులు బ్రహ్మోత్సవమున బ్రహ్మశ్రీ ఆర్. శివ కార్తీక్ శాస్త్రి వైదిక నిర్వాహణలో జయ మహోత్తర యంత్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు.

* జైశ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లిన కుషాయిగూడ

కుషాయిగూడ బస్టాండ్ లో 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కొత్త రామారావు పజ్జూరి పావనిరెడ్డి, బొంతు శ్రీదేవి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, బిజెపి నేత వీరేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త చికోటి ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నిమ్మల వెంకన్న, అధ్యక్షులు ఎస్ కె మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు నక్కల శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి నర్సింగోజు రాంబాబు, కోశాదికారి ఎస్ కె సిద్దావలి, జాయింట్ సెక్రటరీ బండారు సైదులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, వల్దాసు శ్రీను, రాపర్తి శ్రీనివాస్, బంటు చొక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం ఎక్స్ రోడ్ లో మేడే వేడుకలు**

సూర్యాపేట పట్టణం లోని ఖమ్మం ఎక్స్ రోడ్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సాజిద్ ఖాన్, బొప్పన శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఐఎన్ టియుసి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ లు చిలుముల సునీల్ రెడ్డి, సంద్రపాటి విజయ్ కుమార్, కక్కిరేణి శ్రీనివాస్, బైరు వెంకన్న, సాజిద్ నీడ్స్, బంటు చొక్కయ్య, పడిదల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు హైదరాబాదులో కవిత కీలక ప్రెస్ మీట్

హైదరాబాద్ : కొత్తగా ఏర్పాటైన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియా ముందుకు రానున్నారు. మే 2వ తేదీ (శనివారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో జరిగే 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఈ కార్యక్రమాన్ని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంపై కవిత స్పందిస్తూ, తన కొత్త పార్టీని విజయవంతంగా ప్రారంభించిన అనంతరం జర్నలిస్టులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ భవిష్యత్తుకు సంబంధించిన తమ పార్టీ సమగ్ర దార్శనికతను, రాష్ట్ర ప్రగతి కోసం రూపొందించిన రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా పంచుకుంటానని ఆమె పేర్కొన్నారు.

# కార్మికులారా.. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ రాబోతున్నారు: కేటీఆర్



హైదరాబాద్: కొవిడ్ సమయంలో కార్మికులను కడుపులో పెట్టుకొని చూశామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఇతర రాష్ట్రాల కార్మికుల కోసం కేసీఆర్ ఉచిత రైళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో కేటీఆర్ మాట్లాడారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. "తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్రం తగ్గించాలి. సఫాయిల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా? రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారు" అని కేటీఆర్ అన్నారు.

## శంషాబాద్ వద్ద ఓఆర్ఆర్‌పై ప్రమాదం.. ఆరుగురి మృతి



హైదరాబాద్: శంషాబాద్ వద్ద ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16 వద్ద ఆగివున్న లారీని వెనక నుంచి కారు ఢీకొంది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోవడంతో.. మృతదేహాలు అందులోనే చిక్కుకుపోయాయి. ప్రమాదంలో మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఘటనాస్థలికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను అతికష్టం మీద వాహనం నుంచి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులంతా సిరిసిల్లకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరంతా యాదగిరిగుట్ట వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

**కేటీఆర్ దిగ్భ్రాంతి**

రోడ్డు ప్రమాదంలో ఆరుగురు సిరిసిల్ల వాసులు మృతి చెందడం పట్ల మాజీ మంత్రి కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిరిసిల్ల బీఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కుటుంబ సభ్యులు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన సంతాపం ప్రకటించారు.

# పెండింగ్ చలాన్ల పేరుతో మళ్లీ బండి జప్తు హోం సెక్రటరీ, డీజీపీలకు హైకోర్టు నోటీసులు

- వాహనాలు సీజ్ చేయవద్దంటూ గతంలోనే హైకోర్టు ఆదేశాలు
- హైకోర్టు ఆదేశాలను పాటించకుండా వాహనాలు సీజ్ చేస్తున్న పోలీసులు
- హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన బాధితుడు



హైదరాబాద్: పెండింగ్ చలాన్లు ఉన్నాయనే నెపంతో వాహనాలను జప్తు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. న్యాయస్థానం గతంలో జారీ చేసిన స్పష్టమైన ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్నందుకు గాను ఉన్నతాధికారులకు కోర్టు నోటీసులు జారీ చేసింది. పెండింగ్ చలాన్లు ఉన్నంత మాత్రాన పోలీసులు వాహనాలను సీజ్ చేయకూడదని గతంలోనే హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే, ఈ ఆదేశాలను బేఖాతరు చేస్తూ పోలీసులు ఇంకా వాహనాలను జప్తు చేస్తున్నారని ఒక బాధితుడు హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. అధికారులు ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం... రాష్ట్ర డీజీపీ, హోం శాఖ కార్యదర్శి, అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్ లకు నోటీసులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాహనాలను ఎందుకు సీజ్ చేస్తున్నారో తెలపాలని, దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. అధికారుల వివరణను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణను జూన్ 19వ తేదీకి వాయిదా వేసింది. పెండింగ్ చలానాల విషయంలో పోలీసులు కేవలం చట్టపరంగా జరిమానా వసూలు చేయాలి తప్ప, వాహనాన్ని స్వాధీనం చేసుకునే హక్కు లేదని ఈ పరిణామం ద్వారా మరోసారి స్పష్టమైంది.

## కవిత వల్లే కేసీఆర్ మళ్లీ మేల్కొంటున్నారు: మహేశ్ గౌడ్

- చెరువులను కబ్జాల నుంచి విముక్తి చేస్తే కేసీఆర్ కు వచ్చిన ఇబ్బంది ఏమిటన్న మహేశ్
- హైడ్రా నిబంధనలను కేసీఆర్ చదువుకోవాలని హితవు
- రాజకీయ ఉనికి కోసమే కేసీఆర్ బయటకు వస్తున్నారని ఎద్దేవా
- త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీ ఉంటుందని వెల్లడి
- మంత్రివర్గ విస్తరణపై సీఎం నిర్ణయం తీసుకుంటారన్న పీసీసీ చీఫ్



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లోని చెరువుల కబ్జాల విముక్తి కోసం ప్రభుత్వం చేపట్టిన హైడ్రా చర్యలపై కేసీఆర్ అభ్యంతరం చెప్పడాన్ని పీసీసీ చీఫ్ తప్పుపట్టారు. నగరం చుట్టూ ఉన్న చెరువులను బీఆర్ఎస్ నాయకులే కబ్జా చేశారని, అందుకే హైడ్రా వల్ల ఆ పార్టీ నేతలకు ఇబ్బంది కలుగుతోందని ఎద్దేవా చేశారు. చెరువులను కబ్జాల నుండి విముక్తి చేస్తే కేసీఆర్ కి వచ్చిన ఇబ్బంది ఏంటని ఆయన నిలదీశారు. హైడ్రా నిబంధనల గురించి కేసీఆర్ చదువుకుంటే మంచిదని హితవు పలికారు. టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) అధ్యక్షురాలు కవిత వల్లే కేసీఆర్ మళ్లీ మేల్కొంటున్నారని, ఆమె భయం వల్లే ఆయన బయటకు వస్తున్నారని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో కవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ ప్రజల కోసం కాకుండా రాజకీయ ఉనికి కోసమే బయటకు వస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేస్తున్నామని చెబుతూనే, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా మహేశ్ గౌడ్ కొన్ని కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీ ఉంటుందని, దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తయిందని తెలిపారు. ఇక అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం తీసుకునే అధికారం పూర్తిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని ఆయన స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సిందూర్‌కు ఏడాది.. మరోసారి మీడియా ముందుకు ఆ ఇద్దరు..

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా గతేడాది మే 7న భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. ఆనాటి ఆపరేషన్ విషయాలను వెల్లడించి.. దేశ ప్రజల దృష్టిని ఆకర్షించిన అధికారిణులు మరోసారి మీడియా ముందుకు రానున్నారు. మే 7తో ఆపరేషన్ నిర్వహించి ఏడాది కావస్తుండడంతో అదే తేదీన కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియా ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు అధికార వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ఇద్దరు అధికారిణులతో పాటు ఈ మీడియా సమావేశంలో నేవీ కమాండర్ ప్రేరణా దేవస్థలి, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఈ బ్రీఫింగ్‌లో ఆపరేషన్ సిందూర్ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలు, ప్రాముఖ్యత, దాని వెనుక జరిగిన ప్రణాళిక వంటి విషయాల గురించి వారు మాట్లాడే అవకాశం ఉంది. దేశ రక్షణలో పెరుగుతున్న మహిళా అధికారుల పాత్రను దేశ ప్రజలకు తెలియజేయడం కూడా ఈ





కార్యక్రమం వెనుక ఉన్న మరో ఉద్దేశంగా తెలుస్తోంది. గుజరాత్‌కు చెందిన సోఫియా బయోకెమిస్ట్రీలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1990ల్లో సైన్యంలో చేరారు. ఆర్మీ సిగ్నల్ కోర్‌కు చెందిన సీజన్డ్ ఆఫీసర్. మూడు దశాబ్దాల ప్రయాణంలో ఆమె రాజీలేని వైఖరి ప్రదర్శించారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసి, భారత వైమానిక దళంలోని హెలికాప్టర్ పైలట్‌గా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు.

## నేడు మీ ఫోన్‌కు అలర్ట్.. ఎందుకంటే..?

దిల్లీ: జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం దేశవ్యాప్తంగా సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ వ్యవస్థ పరీక్షను నిర్వహించనున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, రాజధాని నగరాల్లో ఈ పరీక్ష చేపట్టనున్నారు. సరిహద్దు ప్రాంతాలు, ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో దీనికి మినహాయింపునిచ్చారు. పరీక్ష సమయంలో ప్రజలకు తమ మొబైల్ ఫోన్లలో అత్యవసర అలర్ట్ నోటిఫికేషన్ వస్తుంది. గట్టిగా శబ్దం లేదా వైబ్రేషన్‌తో ఇది రావచ్చు. అలర్ట్ వ్యవస్థ సమర్థతను పరీక్షించేందుకు పంపించే సందేశం ఇదని.. ఎలాంటి అత్యవసర పరిస్థితి లేదని అధికారులు వివరించారు. అత్యవసర



సమయాల్లో కీలక సమాచారాన్ని వేగంగా ప్రజలకు చేరవేయడమే దీని ప్రధాన ఉద్దేశం.

## మమతపై నిఘా ఉంచాం: సువేందు అధికారి

కోల్‌కతా, మే 01: బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కదలికలపై నిఘా ఉంచామని ప్రతిపక్ష నేత సువేందు అధికారి పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలకు ముందు ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసేందుకు ఈ చర్యలు చేపట్టామన్నారు. గురువారం మమత భవానిపూర్‌లోని ఓ ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌లో దాదాపు 4గంటల పాటు ఉండి.. తెల్లవారుజామున 12:07 గంటలకు అక్కడి నుంచి వెళ్లిపోయారని అన్నారు. ఆమె అక్కడ ఉన్నంత సేపు తమ ఏజెంట్ దీదీ కదలికలను గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు . ఎలాంటి అవకతవకలు జరగకుండా ఇతర ప్రాంతాల్లోని స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కూడా తమ నేతలు నిఘా ఉంచారని తెలిపారు. ఈ మేరకు భవానిపూర్



స్ట్రాంగ్ రూమ్‌లో మమత ఉన్న ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆమె ఎంత ప్రయత్నం చేసినా.. నిబంధనలు ఉల్లంఘించకుండా తాము అడ్డుకున్నామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ అనంతరం ఈవీఎంల నిర్వహణలో భారీ లోపాలు చోటుచేసుకున్నాయని టీఎంసీ ఆరోపించిన నేపథ్యంలో సువేందు ఈ వ్యాఖ్యలు చేశారు. మమతా బెనర్జీ సొంత నియోజకవర్గమైన భవానిపూర్ నుంచే సువేందు భాజపా తరఫున పోటీ చేశారు.

### ఇది ఎన్నికల బిల్లే.. ఇక పెట్రోల్ వంతు

## బండ బాదుడుపై రాహుల్ గాంధీ

దిల్లీ: వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ (Commercial LPG cylinder) ధరను భారీగా పెంచడంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ (Rahul Gandhi) స్పందించారు. ఇది 'ఎన్నికల బిల్లు' అంటూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. కేంద్రం తర్వాతి బాదుడు పెట్రోల్, డీజిల్‌పైనే అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ''ఎన్నికల తర్వాత ద్రవ్యోల్బణ సెగ తగులుతుందని నేను ముందే చెప్పా. అన్నట్లుగానే ఈ రోజు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను రూ.993 పెంచారు. ఒక్క రోజులోనే



భారీ పెంపు ఇది. ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు. ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు వాణిజ్య సిలిండర్‌పై రూ.1380 పెంచారు. అంటే కేవలం మూడు నెలల్లోనే ఈ గ్యాస్ సిలిండర్ ధర ఏకంగా 81శాతం పెరిగింది. టీ స్టాల్, దాబా, హోటల్, బేకరీ, స్వీట్‌షాపులకు ఇక భారమే. ఈ ప్రభావం మీ ప్లేట్‌పైనా పడుతుంది. ఇప్పుడు గ్యాస్‌పై పెంచారు. తర్వాతి బాదుడు పెట్రోల్, డీజిల్‌పైనే'' అని రాహుల్ గాంధీ కేంద్రంపై మండిపడ్డారు.



## పవన్ ఖేడాకు ముందస్తు బెయిల్

న్యూఢిల్లీ, మే 01 : కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా కు భారీ ఊరట లభించింది. అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ సతీమణిపై వ్యాఖ్యల కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో ఖేడాకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. అస్సాం సీఎం సతీమణి రిణికి భూయాన్ శర్మకు పలు పాస్‌పోర్టులు, విదేశాల్లో ఆస్తులు ఉన్నాయంటూ ఖేడా చేసిన ఆరోపణలపై ఆమె ఫిర్యాదు మేరకు గువాహటిలో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పవన్ ఖేరా చేసిన అభ్యర్థనను గువాహటి హైకోర్టు తిరస్కరించడంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుచేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా విచారణకు సహకరించాలని, పిలిచినప్పుడు పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని పవన్‌ఖేడాను న్యాయస్థానం ఆదేశించింది. సాక్ష్యాలు తారుమారు చేయడం వంటి చర్యలకు పాల్పడకూడదని పేర్కొంది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని స్పష్టం చేసింది. ఇక, విచారణ సమయంలో అవసరమని భావిస్తే.. అదనపు షరతులు విధించే స్వేచ్ఛ ట్రయల్ కోర్టుకు ఉందని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది.

## పైలట్ల భద్రతపై డీజీసీఏకు పైలట్స్ అసోసియేషన్ లేఖ

పైలట్లకు తప్పనిసరిగా విశ్రాంతి కల్పించేందుకు రూపొందించిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (FDTL) నిబంధనలు అమల్లోకి రాకపోవడంపై ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తంచేసింది. విమాన ప్రయాణంలో పైలట్లు అనారోగ్యానికి గురవడం, మరణించడం వంటి విషయాలపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (DGCA)కు లేఖ రాసింది. ఇటీవల విధుల్లో ఉండగానే పలువురు పైలట్లు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో విమాన భద్రత, నియంత్రణ, విమాన సిబ్బంది శ్రేయస్సు వంటి విషయాల్లో ఆందోళన వ్యక్తంచేసింది. గతంలో పలు విజ్ఞప్తులు చేసినప్పటికీ.. పైలట్లకు తప్పనిసరిగా విశ్రాంతి కల్పించే నిబంధనలను నిరంతరం వాయిదా వేయడం వల్లే ఈ సమస్యలు



తలెత్తుతున్నాయని పైలట్స్ అసోసియేషన్ పేర్కొంది. విమానయాన సంస్థలకు నిరంతరం మినహాయింపులను మంజూరుచేస్తుండడం ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను నీరుగార్చిందని తెలిపింది. తాత్కాలిక చర్యలుగా ప్రవేశపెట్టిన ఈ సడలింపుల వల్ల పైలట్లకు విశ్రాంతి ఉండట్లేదని పేర్కొంది. దీనివల్ల వారు మానసికంగా, శారీరకంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను వెంటనే అమలుచేయడానికి మార్గదర్శకాలు రూపొందించాలని డీజీసీఏను కోరింది.



### పెట్రోల్, డీజిల్ ధరల పెంపును తోసిపుచ్చలేం..

## ప్రభుత్వ వర్గాలు

పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ఉంటుందని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. విపక్షాలు కూడా ఇదే వాదన చేస్తున్న వేళ వాణిజ్య సిలిండర్ ధర భారీగా పెరిగింది. ఈ క్రమంలోనే సమీప భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును కొట్టిపారేయలేమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు భారీగా పెరిగినప్పటికీ, నాలుగేళ్లుగా రిటైల్ ధరలు సవరించకపోవడం వల్ల నష్టాలు పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశాన్ని తోసిపుచ్చలేమని పేర్కొన్నాయి. హర్మూజ్ జలసంధి మార్గంలో నౌకల రాకపోకలపై ఆంక్షలు, అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు కొలిక్కి రాకపోవడంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇటీవల బ్యారెల్ ధర 126 డాలర్లకు చేరుకుంది. నాలుగేళ్లలో ఇదే గరిష్ఠం. ఆ తర్వాత కొంత తగ్గి ప్రస్తుతం 110 డాలర్లపైనే కొనసాగుతోంది.

**సమర్థించుకున్న కేంద్ర మంత్రి**

మరోవైపు వాణిజ్య సిలిండర్ ధరను పెంచడాన్ని పెట్రోలియంశాఖ సహాయ మంత్రి సురేష్ గోపి సమర్థించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## అమెరికాకు 100 బిలియన్ డాలర్ల నష్టం : ఇరాన్

ఇరాన్‌తో చేస్తున్న యుద్ధం కారణంగా తమ దేశానికి 25 బిలియన్ డాలర్లు (సుమారు రూ 2.30లక్షల కోట్లు) ఖర్చయినట్లు ఇటీవల అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఖండించారు. యుద్ధం ఖర్చును అమెరికా తక్కువ చేసి చూపిస్తోందన్నారు. ఇప్పటికే అమెరికాకు 100 బిలియన్ డాలర్ల (సుమారు రూ.9లక్షల కోట్లు) మేర నష్టం వాటిల్లిందని అన్నారు. ''ఖర్చుపై పెంటగాన్ అబద్ధాలు చెబుతోంది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కారణంగా అమెరికాకు భారీగా నష్టం వాటిల్లింది. ఈ యుద్ధ ప్రభావం అమెరికా పన్ను చెల్లింపుదారులపై పరోక్షంగా చాలా ఉంది. ప్రతి అమెరికా కుటుంబంపైనా ఆర్థిక భారం పడుతోంది'' అని అరాగ్చీ పేర్కొన్నారు.

### ఈసారైనా ట్రంప్‌ను

## నోబెల్ వరిస్తుందా..? మరోసారి మొదలైన చర్చ

ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'నోబెల్ శాంతి బహుమతి 2026' (Nobel Peace Prize 2026)కి సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. దీంతో ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై అందరి దృష్టి పడింది. శాంతి బహుమతి కోసం నార్వేజియన్ నోబెల్ కమిటీకి 287 నామినేషన్లు రాగా.. అందులో ట్రంప్ (Donald Trump) పేరు కూడా ఉండొచ్చని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీంతో ఈసారైనా ట్రంప్‌ను శాంతి బహుమతి వరిస్తుందా అనే చర్చ మొదలైంది. 208 మంది వ్యక్తులు, 79 సంస్థల నుంచి నామినేషన్లు వచ్చినట్లు గురువారం నోబెల్ కమిటీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇందులో ట్రంప్ పేరు కూడా ఉండొచ్చని తెలుస్తోంది. ఆయనతో పాటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బర్గ్, ఐరాస ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సెస్కా అల్బనీస్ సహా మరికొంతమంది పేర్లు కూడా ఇందులో ఉన్నట్లు సమాచారం. నామినేషన్లకు సంబంధించిన పేర్లను కమిటీ అత్యంత రహస్యంగా ఉంచుతారు గనక.. ఈ పేర్లకు సంబంధించి ఎలాంటి ధ్రువీకరణ లేదు.

ఇరాన్ యుద్ధం వేళ.. శాంతి వరిస్తుందా?

ఎనిమిది యుద్ధాలు ఆపానని ప్రకటించుకుంటూ.. నోబెల్ శాంతి బహుమతిపై గతేడాది ట్రంప్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇజ్రాయెల్, రష్యా, పాకిస్థాన్ సహా పలు దేశాలు, అనేకమంది వ్యక్తులు ఆయన పేరును ప్రతిపాదించారు. చివరికి వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనా మచాడోకు అది దక్కడంతో ట్రంప్‌నకు నిరాశ తప్పలేదు. తాజాగా వచ్చిన నామినేషన్లలో కూడా ట్రంప్ పేరున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే, ఈ ఏడాది ప్రారంభంలో ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై ట్రంప్ భీకర యుద్ధానికి దిగారు. ఈ యుద్ధంలో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ.. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గలేదు. మరోవైపు, శాంతి చర్చలకు చేసిన ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి. ఈ తాజా పరిణామాల నేపథ్యంలో ట్రంప్ కలలు కంటున్న శాంతి బహుమతి ఆయన్ను వరిస్తుందా? లేదా? అనేది చూడాలి. కాగా.. 2026 నోబెల్ శాంతి బహుమతి అక్టోబరు 9న ప్రకటిస్తారు. డిసెంబరు 10న ఓస్లోలో దీన్ని ప్రదానం చేయనున్నారు. ఈ నామినేషన్ల సమర్పణ గడువు జనవరి 31నే ముగిసింది.



# ఏటీఎఫ్ ధరల ఎఫెక్ట్..

**100 సర్వీసులను తగ్గించుకోవాలని ఎయిరిండియా నిర్ణయం**

**కొన్ని మార్గాలకు విమానాలను నడపడం**

**భారంగా భావిస్తున్న ఎయిరిండియా**




**న్యూఢిల్లీ:** ఇంధన వినియోగం అధికంగా ఉన్న యూరప్, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ సర్వీసులకు కోత లండన్, ప్యారిస్, న్యూయార్క్ నుంచి రాకపోకలు సాగించే విమానాల సంఖ్య తగ్గే అవకాశం ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక భారంగా మారిన పలు మార్గాలలో విమాన సర్వీసులను నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో రోజువారీగా 100 సర్వీసులను తగ్గించుకోనుంది. ఏటీఎఫ్ ధరలు పెరిగినందున కొన్ని మార్గాలకు విమానాలను నడపడం ఆర్థిక భారంగా ఎయిరిండియా భావిస్తోంది. ఎయిరిండియా రోజుకు సగటున 1,100 సర్వీసులను నడుపుతోంది. ఇంధన వినియోగం అధికంగా ఉండి, మార్జిన్లు అంతగా లేని యూరప్, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి సుదూర అంతర్జాతీయ మార్గాలలోని సర్వీసులకు ప్రధానంగా కోత పెట్టనుంది. అలాగే, ఢిల్లీ, ముంబై నగరాలకు లండన్, ప్యారిస్, న్యూయార్క్, టొరంటో, శాన్‌ఫ్రాన్సిస్కో, సిడ్నీ, మెల్‌బోర్న్ నుంచి రాకపోకలు సాగించే విమానాల సంఖ్య కూడా తగ్గనుంది. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో వరుసగా రెండో నెల ఏటీఎఫ్ ధరలు పెరిగాయి. అంతర్జాతీయ విమాన సంస్థలకు ఏటీఎఫ్ ధరను 5 శాతం పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. తాజా ప్రకటనతో ఢిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధర ఐదు శాతం పెరిగి, 1,511.86 డాలర్లకు చేరుకుంది. ఇంధన ధరలు పెరగడంతో నిర్వహణ వ్యయాలు భారంగా మారుతాయని విమానయాన సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# ఈ ఒక్క ఏడాదే రూ.2 లక్షల కోట్ల కొత్త ఆస్తులు

**ఈ ఏడాది కొత్తగా రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తుల సమీకరణ**

**అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సంచలన ప్రకటన**

**35 ఏళ్లలో సాధించిన వృద్ధిని ఈ ఒక్క ఏడాదే అందుకుంటామని వెల్లడి**

**దేశ నిర్మాణంలో భాగంగా పలు కీలక ప్రాజెక్టులు చేపడుతున్నామని స్పష్టీకరణ**

**ప్రధాని మోదీ 'వికసిత భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తామన్న అదానీ**



**న్యూఢిల్లీ:** అదానీ గ్రూప్ తమ వ్యాపారాల్లో వేగవంతమైన వృద్ధిని కొనసాగిస్తూ ఈ ఒక్క సంవత్సరంలోనే కొత్తగా రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తులను సమకూర్చుకోనున్నట్లు గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ సంచలన ప్రకటన చేశారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రూప్‌లోని 4 లక్షల మంది ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గడిచిన 35 ఏళ్లలో తాము సుమారు రూ.2 లక్షల కోట్ల ఆస్తులను నిర్మించామని, కానీ ఇప్పుడున్న తమ సామర్థ్యంతో ఈ ఒక్క ఏడాదిలోనే మరో రూ.2 లక్షల కోట్ల ఆస్తులను జోడించబోతున్నామని ఆయన ఉద్ఘాటించారు.

ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధనలో తమ వంతు పాత్ర పోషిస్తామని గౌతమ్ అదానీ స్పష్టం చేశారు. తాము చేపట్టే ప్రాజెక్టులు కేవలం పనులు పూర్తి చేయడం కాదని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడమేనని ఆయన అన్నారు. ముంద్రా పోర్టు, గంగా ఎక్స్‌ప్రెస్‌వే వంటి ప్రాజెక్టులను ఉదాహరణగా చూపుతూ, ఇవి దేశ నిర్మాణంలో కీలకమైనవని పేర్కొన్నారు.

పలు కీలక ప్రాజెక్టుల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఒకప్పుడు బీడుభూమిగా ఉండి, ఇప్పుడు దేశంలోనే అతిపెద్దదైన ముంద్రా పోర్టు, కేరళలోని విళింజం పోర్టులు దేశ వాణిజ్యాన్ని, అంతర్జాతీయ సముద్ర వాణిజ్య పటంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. కచ్‌లోని ఖవ్డాలో నిర్మిస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఇంధనాన్ని అందిస్తుందన్నారు.

అలాగే, నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని, ఇటీవల ప్రారంభమైన గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఉత్తరప్రదేశ్‌లో 8 కోట్ల మంది ప్రజల జీవితాలను మార్చబోతోందని వివరించారు. మీరట్-ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రయాణ సమయం 10-11 గంటల నుంచి 5-6 గంటలకు తగ్గుతుందని తెలిపారు.

ముంబైలోని ధారవి మురికివాడల పునరాభివృద్ధి ప్రాజెక్టును కేవలం ఒక ప్రాజెక్టుగా కాకుండా, మానవ పరివర్తనలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత సవాలుతో కూడిన ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. దేశ నిర్మాణంలో భాగంగా తాము చేపడుతున్న ఈ ప్రాజెక్టులన్నీ తమ వంతు వినయపూర్వకమైన సేవ అని గౌతమ్ అదానీ పేర్కొన్నారు.

# దేశంలో కొత్త శకం..

**ఇక టోల్ ప్లాజాలో ఆగక్కర్లేదు!**

**దేశంలో తొలి బారియర్-ఫ్రీ టోల్ ప్లాజా ప్రారంభం**

**సూరత్ సమీపంలో ఆగకుండానే టోల్ చెల్లించే విధానం**

**ఫాస్ట్‌ట్యాగ్, నంబర్ ప్లేట్ రీడింగ్ ద్వారా ఆటోమేటిక్‌గా వసూలు**

**2026 చివరి నాటికి దేశవ్యాప్తంగా అమలుకు కేంద్రం ప్రణాళిక**

**ట్రాఫిక్ రద్దీకి చెక్, భారీగా ఇంధనం ఆదా అయ్యే అవకాశం**




**న్యూఢిల్లీ:** దేశంలో టోల్ వసూళ్ల విధానంలో ఒక విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టారు. వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగకుండానే ప్రయాణించేందుకు వీలు కల్పించే భారతదేశపు మొట్టమొదటి బారియర్-ఫ్రీ టోల్ ప్లాజా కార్యకలాపాలు ప్రారంభించింది. ముంబై-ఢిల్లీ జాతీయ రహదారిపై సూరత్ సమీపంలోని చోర్యాసి టోల్ ప్లాజా వద్ద ఈ అధునాతన వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. ఫిబ్రవరి 2 నుంచి దాదాపు రెండు నెలల పాటు విజయవంతంగా పరీక్షించిన తర్వాత దీనిని పూర్తిస్థాయిలో ప్రారంభించారు.

ఈ కొత్త విధానంలో టోల్ ప్లాజాల వద్ద భౌతికంగా అడ్డంకులు (బారియర్లు) ఉండవు. మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో టెక్నాలజీ ఆధారంగా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ దీనిని అమలు చేస్తోంది.

# దంచేసిన నిశాంక, రాహుల్..

**ఢిల్లీకి నాలుగో విజయం..!**

**జైపూర్:** అజేయంగా దూసుకెళ్తున్న పంజాబ్ కింగ్స్‌కు చెక్ పెట్టిన రాజస్థాన్ రాయల్స్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ షాకిచ్చింది. జైపూర్‌లో శుక్రవారం జరిగిన భారీ స్కోర్ల మ్యాచ్‌లో ఢిల్లీ అద్భుతం చేసింది. 226 పరుగుల ఛేదనలో కేఎల్ రాహుల్(75), పథుమ్ నిశాంక(62) శతక భాగస్వామ్యంతో పునాది వేశారు. ఆర్చర్ భయపెట్టినా.. స్టబ్స్(18 నాటౌట్), అశుతోష్ శర్మ(25 నాటౌట్)లు రాణించడంతో హ్యాట్రిక్ ఓటముల తర్వాత విజయంతో ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకుంది ఢిల్లీ.





రాజస్థాన్ నిర్దేశించిన భారీ ఛేదనను ఢిల్లీ ఓపెనర్లు దూకుడుగా మొదలెట్టారు. ఈ సీజన్‌లో విఫలమవుతున్న పథుమ్ నిశాంక(62) ఆర్చర్, బర్గర్ బౌలింగ్‌లో ఎడాపెడా దంచేశాడు. పవర్ ప్లే చివరి బంతికి సిక్సర్‌తో 22 బంతుల్లో తొలి అర్ధ శతకంతో మెరిశాడు. కేఎల్ రాహుల్(75) .. ఢిల్లీ గెలుపు దిశగా సాగింది. మ్యాచ్‌ను లాగేసుకుంటున్న జోడీని ఎట్టకేలకు జడేజా విడదీశాడు. స్వీప్ షాట్ ఆడాలనుకున్న నిశాంక వికెట్ల ముందు దొరికిపోవడంతో తొలి వికెట్ 101 భాగస్వామ్యానికి తెరపడింది.

ఆ తర్వాత నితీశ్ రాణా(33) జతగా మరింత రెచ్చిపోయిన రాహుల్.. అవసరమైన రన్‌రేటును 9కి తీసుకొచ్చాడు. దేశ్‌పాండే ఓవర్లో రాణా వికెట్ కీపర్ జురెల్ చేతికి చిక్కాడు. 30 బంతుల్లో 53 పరుగులు కావాల్సిన దశలో.. ఆర్చర్ ఓవర్లో బాదిన రాహుల్ నేరుగా ఫెరీరాకు క్యాచ్ ఇచ్చాడు. కానీ, స్టబ్స్(18 నాటౌట్), అశుతోష్ శర్మ(25 నాటౌట్) ద్వయం నింపాదిగా ఆడి రాజస్థాన్ ఆశలపై నీళ్లు చల్లింది. చివరి ఓవర్లో సింగిల్ తీయగా ఢిల్లీ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది.

### పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్

సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్(90) దుమ్మురేపాడు. ప్రతిమ్యాచ్‌లో శుభారంభమిస్తున్న ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(6), వైభవ్ సూర్యవంశీ (4)లు విఫలమైనా కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టుకు భారీ స్కోరందించాడు. ఎప్పటిలానే ధ్రువ్ జురెల్(42) తన విధ్వంసాన్ని కొనసాగించగా.. డెత్ ఓవర్లలో డొనొవాన్ ఫెరీరా(47 నాటౌట్) పిడుగల్లే ఢిల్లీ బౌలర్లపై పడ్డాడు. చివరి మూడు ఓవర్లలో 52 రన్స్ పిండుకున్న ఫెరీరా ఢిల్లీకి 226 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలకమ్యాడు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌లోకి
# అండర్-19 వరల్డ్ కప్ హీరో

**గాయం కారణంగా ఐపీఎల్ 2026 సీజన్‌కు దూరమైన శివమ్ మావి**

**మావి స్థానంలో యువ ఆల్‌రౌండర్ ఆర్ఎస్ అంబరీష్‌ను తీసుకున్న ఎస్ఆర్‌హెచ్**

**అండర్-19 ప్రపంచకప్‌లో సత్తా చాటిన అంబరీష్**

**ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఇది నాలుగో రీప్లేస్‌మెంట్**

**ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న హైదరాబాద్ జట్టు**




**హైదరాబాద్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో దూసుకెళుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టులో మరో మార్పు చోటుచేసుకుంది. గాయం కారణంగా పేసర్ శివమ్ మావి ఈ సీజన్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఆల్‌రౌండర్ ఆర్ఎస్ అంబరీష్‌ను రీప్లేస్‌మెంట్‌గా తీసుకున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించింది. గజ్జల్లో గాయంతో మావి టోర్నీ నుంచి వైదొలగగా, రూ.30 లక్షలకు అంబరీష్‌ను జట్టులోకి తీసుకున్నట్లు ఐపీఎల్ నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

చెన్నైకి చెందిన అంబరీష్, ఈ ఏడాది జరిగిన అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. కుడిచేతి వాటం మీడియం పేసర్, ఎడమచేతి వాటం బ్యాటర్ అయిన అంబరీష్, ఆ టోర్నీలో 11 వికెట్లు పడగొట్టి భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. బ్యాట్‌తో, బంతితో రాణించగల సత్తా ఉండటంతో అతడిని భవిష్యత్ స్టార్‌గా పరిగణిస్తున్నారు.

ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ జట్టును గాయాల సమస్య వెంటాడుతోంది. ఇప్పటికే పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు పలువురు ఆటగాళ్లను రీప్లేస్‌మెంట్‌గా తీసుకుంది. జాక్ ఎడ్వర్డ్స్ స్థానంలో డేవిడ్ పేన్‌ను, ఆ తర్వాత అతను గాయపడటంతో గెరాల్డ్ కోయెట్జీని తీసుకుంది. మరోవైపు, బ్రైడన్ కార్స్ గాయంతో దూరమవడంతో శ్రీలంక పేసర్ దిల్షాన్ మధుశంకను జట్టులోకి చేర్చుకుంది.

# కెనడా క్రికెట్‌లో కొత్త శకం..

**హెడ్ కోచ్‌గా భారత సంతతి వ్యక్తి**

**కెనడా పురుషుల క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా మాంటీ దేశాయ్ నియామకం**

**నేపాల్‌కు వన్డే హోదా తిరిగి సాధించడంలో కీలక పాత్ర పోషించిన దేశాయ్**

**అసోసియేట్ జట్లను తీర్చిదిద్దడంలో ఆయనకు 20 ఏళ్ల అనుభవం**

**కెనడా సామర్థ్యాన్ని నిలకడైన ప్రదర్శనగా మారుస్తానని చెప్పిన మాంటీ దేశాయ్**

**దేశాయ్ నాయకత్వంలో జట్టు పురోగతి సాధిస్తుందని క్రికెట్ కెనడా విశ్వాసం**



**కెనడా:** అంతర్జాతీయ క్రికెట్‌లో తమ స్థానాన్ని పదిలపరుచుకునే దిశగా కెనడా క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. తమ పురుషుల జాతీయ జట్టు హెడ్ కోచ్‌గా అనుభవజ్ఞుడైన మాంటీ దేశాయ్‌ను నియమించింది. అసోసియేట్ దేశాల జట్లను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో పేరుగాంచిన దేశాయ్ నియామకం, కెనడా క్రికెట్‌లో కొత్త శకానికి నాంది పలుకుతుందని భావిస్తున్నారు.

మాంటీ దేశాయ్‌కు అంతర్జాతీయ కోచింగ్‌లో 20 ఏళ్లకు పైగా విస్తృతమైన అనుభవం ఉంది. ముఖ్యంగా నేపాల్ క్రికెట్ జట్టుకు ఆయన అందించిన సేవలు అమోఘం. ఆయన కోచింగ్‌లోనే నేపాల్ వన్డే హోదాను తిరిగి నిలబెట్టుకోవడమే కాకుండా పలు ఐసీసీ గ్లోబల్ ఈవెంట్లకు అర్హత సాధించింది. ఆఫ్ఘనిస్థాన్, యూఏఈ, వెస్టిండీస్ వంటి జట్లతో కూడా ఆయన పనిచేశారు. ఐపీఎల్ ఫ్రాంచైజీలకు టాలెంట్ స్కౌటింగ్‌లోనూ సహకారం అందించారు. వర్ధమాన జట్లలో నమ్మకాన్ని, క్రమశిక్షణను, పోటీతత్వాన్ని నింపడంలో ఆయన స్పెషలిస్ట్‌గా గుర్తింపు పొందారు.

ఈ నియామకంపై మాంటీ దేశాయ్ స్పందిస్తూ... "ఈ బాధ్యతను స్వీకరించడం గౌరవంగా భావిస్తున్నాను. నాపై నమ్మకం ఉంచినందుకు క్రికెట్ కెనడాకు ధన్యవాదాలు. నమ్మకం, క్రమశిక్షణ, నిర్భయత్వం వంటి లక్షణాలు ఎలాంటి అద్భుతాలు చేయగలవో నేపాల్, ఆఫ్ఘనిస్థాన్ వంటి జట్లు నిరూపించాయి.

## ఐసీసీ ర్యాంకింగ్స్.. ఇంగ్లండ్‌ను వెనక్కి నెట్టి
# మూడో స్థానానికి భారత్

**టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల చేసిన ఐసీసీ**

**టెస్టుల్లో టీమిండియా ముందంజ**

**ఇంగ్లండ్‌ను నాలుగో స్థానానికి నెట్టివేసిన టీమిండియా**

**వార్షిక అప్‌డేట్ కారణంగా మారిన సమీకరణాలు**

**తొలి రెండు స్థానాల్లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా యథాతథం**

**డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మాత్రం భారత్‌కు ఆరో స్థానం**



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన పురుషుల టెస్ట్ టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు సత్తా చాటింది. వార్షిక అప్‌డేట్ అనంతరం ఒక స్థానం మెరుగుపరుచుకుని మూడో ర్యాంకుకు ఎగబాకింది. ఈ క్రమంలో ఇంగ్లండ్‌ను నాలుగో స్థానానికి నెట్టివేసింది.

ఐసీసీ ప్రతి ఏటా చేసే ర్యాంకింగ్స్ సమీక్షలో భాగంగా మే 2025 తర్వాత ఆడిన మ్యాచ్‌లకు పూర్తి పాయింట్లు, అంతకుముందు ఆడిన వాటికి 50 శాతం వెయిటేజీ ఇచ్చి ర్యాంకులను ఖరారు చేసింది. ఈ మార్పుల వల్ల ర్యాంకింగ్స్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. తాజా ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా 131 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోగా, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా 119 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది.

భారత్ 104 పాయింట్లతో మూడో స్థానాన్ని కైవసం చేసుకోగా, ఇంగ్లండ్ 102 పాయింట్లతో నాలుగో స్థానానికి పరిమితమైంది. గతంలో న్యూజిలాండ్, సౌతాఫ్రికాలపై సాధించిన విజయాలు, పాకిస్థాన్‌పై సిరీస్ స్వీప్ ఫలితాల ప్రాధాన్యం తగ్గడంతో ఇంగ్లండ్ ర్యాంకు పడిపోయింది.

అయితే, వార్షిక ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉన్నప్పటికీ, ప్రస్తుత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025-27 సీజన్ పట్టికలో భారత్ ఆరో స్థానంలో కొనసాగుతుండటం గమనార్హం. స్వదేశంలో సౌతాఫ్రికాతో, ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని కోల్పోవడంతో భారత్ ప్రస్తుతం 48.15 పర్సంటైల్ ఆఫ్ పాయింట్స్ (పీసీటీ)తో వెనుకబడింది. ఈ డబ్ల్యూటీసీ పట్టికలో ఆస్ట్రేలియా (87.50 పీసీటీ), న్యూజిలాండ్ (77.78 పీసీటీ) తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఇక ఇతర జట్లలో, పాకిస్థాన్ శ్రీలంకను అధిగమించగా, తగినన్ని టెస్టులు ఆడనందున ఐర్లాండ్ ర్యాంకింగ్స్ నుంచి వైదొలిగింది.

MOVIE TIME

# ది ప్యారడైజ్ నుంచి మరో పాట విడుదలకు రెడీ



**టాకీస్:** 'ది ప్యారడైజ్' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు నాని. ఆయన నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నారు. సుధాకర్ చెరుకూరి నిర్మాత. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు, రాఘవ్ జుయల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి బయటకొచ్చిన ఆయా షేర్. పాటకి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇందులోని రెండో గీతాన్ని విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. మే రెండో వారంలో దీన్ని బయటకు వదలనున్నారని.. ఇదో ప్రేమ గీతంగా ఉ ండనుందని సమాచారం. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమాని ఆగస్టు 21న థియేటర్లలోకి తీసుకు రానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. దీనికి తగ్గట్లుగానే మే చివరి నాటికి చిత్రీకరణ పూర్తి చేయాలన్న లక్ష్యంతో చిత్ర బృందం షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

## మరోమారు సుకుమార్-రామ్‌చరణ్ కాంబో

### పెద్ది విడుదల తరవాత పట్టాలెక్కనున్న ప్రాజెక్ట్

**టాకీస్:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సానతో కలిసి తన 16వ చిత్రం పెద్దిలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఇప్పటికే భారీ అంచనాలు సొంతం చేసుకోగా, తదుపరి ప్రాజెక్ట్‌పై కూడా అభిమానుల్లో ఆసక్తి పెరుగుతోంది.చరణ్ కెరీర్‌లో 17వ సినిమాగా దర్శకుడు సుకుమార్‌తో ఓ భారీ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ కాంబినేషన్ అనౌన్స్ అయినప్పటి నుంచే



ఇండస్ట్రీలో మంచి బజ్ క్రియేట్ అయింది. గతంలో సుకుమార్,చరణ్ కాంబినేషన్‌లో వచ్చిన 'రంగస్థలం' భారీ విజయాన్ని అందుకోవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' సినిమా విడుదల తర్వాత రామ్ చరణ్ ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా వెంటనే తన 17వ సినిమాను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. 'పెద్ది' జూన్‌లో విడుదల కానుండగా, అదే నెలలో సుకుమార్ ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభించే ఎ÷-లాన్‌లో ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నారు. భారీ బ్జడెట్‌తో, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను రూపొందించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. సుకుమార్ తన ప్రత్యేకమైన కథనం, డిఫరెంట్ టేకింగ్‌తో సినిమాలను తెరకెక్కించడంలో పాపులర్ కాగా, రామ్ చరణ్ కూడా తన నటనతో ప్రేక్షకులని మరింత అలరించే దిశగా ముందుకు సాగుతున్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రాబోయే ఈ సినిమా మరోసారి ఇండస్ట్రీలో కొత్త రికార్డులు సృష్టిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఏదిఏమైన 'పెద్ది' తర్వాత గ్యాప్ లేకుండా చరణ్ కొత్త సినిమా స్టార్ట్ చేయనున్నాడనే వార్త మెగా ఫ్యాన్స్‌లో ఉ త్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది.



# 'పెద్ది'లో శృతి హాసన్ స్పెషల్ సాంగ్..




టాకీస్: మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సాన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పెద్దిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉత్తరాంధ్ర నేపథ్యంతో రూపొందుతున్న ఈ స్పోర్ట్స్ డ్రామా గురించి మరో ఆసక్తికరమైన వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాలో ఒక స్పెషల్ మాస్ సాంగ్ కోసం గ్లామర్ స్టార్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే ఈ పాట కోసం ఆమె తీసుకుంటున్న పారితోషికం మరింత సంచలనంగా మారింది. సాధారణంగా హీరోయిన్‌గా చేస్తే ఆమె దాదాపు రూ.3 కోట్ల లోపు రెమ్యునరేషన్ తీసుకుంటారని తెలిసినా, 'పెద్ది'లో కేవలం ఒకే ఒక్క పాట కోసం రూ.3.5 కోట్ల వరకు తీసుకుంటున్నట్లు ఇండస్ట్రీ టాక్. హీరోయిన్‌గా ఒక సినిమాకు నెల రోజుల వరకు కాల్షీట్లు ఇవ్వాల్సి ఉ ండగా, స్పెషల్ సాంగ్ కోసం కేవలం 4--5 రోజుల్లో షూటింగ్ పూర్తవుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ రెమ్యునరేషన్ అందుకోవడం వల్ల ఇది శృతి హాసన్‌కు 'బంపర్ ఆఫర్'గా భావిస్తున్నారు సినీ విశ్లేషకులు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, గతంలో రామ్ చరణ్ -- శృతి హాసన్ కలిసి నటించిన ఎవడు బ్లాక్‌బస్టర్ హిట్ సాధించింది. అదే సెంటిమెంట్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ పాట కోసం చరణ్ స్వయంగా శృతిని సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్‌కు శృతి హాసన్ గ్లామర్ తోడైతే ఈ పాట థియేటర్లలో హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ భావిస్తున్నారు.

ఈ స్పెషల్ సాంగ్‌కు సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారని సమాచారం. ఉత్తరాంధ్ర యాసలో సాగే పక్కా మాస్ నంబర్‌గా ఈ పాట రూపొందుతోందని తెలుస్తోంది. హైదరాబాద్ సమీపంలోని జన్వాడలో వేసిన భారీ సెట్‌లో ప్రస్తుతం ఈ పాట చిత్రీకరణ జరుగుతోందని టాక్. గతంలో తమన్నా భాటియా, పూజా హెగ్డే వంటి స్టార్ హీరోయిన్లు స్పెషల్ సాంగ్స్ కోసం భారీ పారితోషికాలు తీసుకున్నారు. ఇప్పుడు శృతి హాసన్ వారిని మించి టాలీవుడ్‌లో అత్యంత ఖరీదైన స్పెషల్ సాంగ్ చేసిన నటిగా నిలిచే అవకాశం కనిపిస్తోంది. అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ సినిమా జూన్‌లో విడుదలకు సిద్ధమవుతోందని సమాచారం. ఒకే పాటతో ఇంతటి చర్చ జరగడం 'పెద్ది' సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా భావిస్తున్నారు సినీ వర్గాలు.

## ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చిన రాకాస




టాకీస్: యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో, నయన్ సారిక హీరోయిన్‌గా నటించిన హారర్ కామెడీ చిత్రం రాకాస ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. దర్శకురాలు మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రం థియేటర్లలో మంచి స్పందన అందుకున్న తర్వాత డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. చిన్న సినిమాగా వచ్చినప్పటికీ, మంచి నిర్మాణ విలువలు, వినోదాత్మక కథతో ప్రేక్షకులను ఆకట్టుకున్న 'రాకాస' ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ వేదికగా నేటి నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన వారు ఇప్పుడు ఈ సినిమాను ఇంటి వద్దే ఆస్వాదించే అవకాశం పొందుతున్నారు. ఈ సినిమా హారర్ ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ మేళవింపుతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించబడింది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలతో కలిసి చూసేందుకు సరదాగా ఉండే కంటెంట్‌గా ఇది నిలుస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. వీకెండ్ లేదా హాలిడే టైంలో ఫ్యామిలీతో కలిసి చూడడానికి ఇది మంచి ఆప్షన్‌గా చెప్పవచ్చు.ఈ చిత్రాన్ని నిహారిక కొణిదెల సమర్పించగా, జీ స్టూడియోస్ నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. టెక్నికల్‌గా కూడా సినిమా మంచి స్థాయిలో ఉండటం, వినోదాన్ని అందించే కథా రూపకల్పన ఉండటం ఈ చిత్రానికి ప్లస్‌గా మారాయి.

మొత్తానికి థియేటర్లలో మంచి టాక్ తెచ్చుకున్న 'రాకాస' ఇప్పుడు ఓటీటీలో మరింత విస్తృతమైన ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైందని చెప్పాలి. హారర్ కామెడీ జానర్‌ను ఇష్టపడే వారికి ఈ సినిమా బెస్ట్ ఆప్షన్‌గా నిలుస్తోంది.ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్టు తెలుస్తుంది.మెగా డాటర్ నిహారిక కొణిదెల తన హోమ్ బ్యానర్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ద్వారా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు. హారర్ ఎలిమెంట్స్‌కు స్వచ్ఛమైన కామెడీని జోడించి రూపొందించిన ఈ కథాంశం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, గెటప్ శ్రీనుల కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది.

## గందరగోళంలో పడేసేలా.. జెట్లీ మూవీ



టాకీస్: మత్తు వదలరా' సిరీస్ చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు రితేశ్ రానా. ఇప్పుడు సత్యతో కలిసి ఆయన రూపొందించిన సినిమా 'జెట్లీ'. ప్రజాపతి (అజయ్) వ్యాపారవేత్త. రూ.15 వేల కోట్ల బ్యాంకింగ్ స్కామ్‌కు పాల్పడి.. దేశం వదిలి దుబాయ్ పారిపోతాడు. దీంతో కేంద్ర హోం మంత్రి మేల్కోటి (శ్రీనివాస్ వడ్లమాని) అతన్ని అరెస్ట్ చేసి తిరిగి దేశానికి రప్పించే బాధ్యతను భారత ఇంటెలిజెన్స్‌కి అప్పజెప్తాడు. అయితే, అప్పటికే జజీరా సిండికేట్‌తో పాటు ఇంకొంత మంది శత్రువుల నుంచి తన ప్రాణాలకు ముప్ప ఉ ందని తెలియడంతో.. ప్రజాపతి స్వయంగా లొంగిపోయినట్లు నటించి, ఆ తర్వాత తప్పించుకోవాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. అతన్ని దుబాయ్ నుంచి కొచ్చికి ప్రత్యేక విమానంలో తీసుకొస్తుండగా.. ఆ స్కామ్‌లో భాగమైన మిగతా వ్యక్తులు తనని చంపేందుకు ఓ ప్రణాళిక రచిస్తారు. ఇలా భారత ఏజెంట్స్ నుంచి తప్పించుకోవాలని ప్రజాపతి.. అతన్ని చంపాలని శత్రువులు ప్రయత్నిస్తున్న తరుణంలో ఆ విమానంలోకి గతం మర్చిపోయిన స్థితిలో డాక్టర్ వేదవ్యాస్ (సత్య) పాత్ర ఎంట్రీ ఇస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు వేదవ్యాస్ ఎవరు? తన వల్ల ప్రజాపతి ఎస్కేప్ ప్లాన్ ఎలా తలకిందులైంది? ప్రజాపతి శత్రువుల్ని అతనెందుకు అడ్డుకున్నాడు? ఆఖరికి ఆ విమానం సేఫ్‌గా కొచ్చిలో ల్యాండ్ అయిందా? లేదా? ఈ కథలో ఏజెంట్ శివానీ రాయ్ (రియా సింఘా), సినీ సుడోకు ఆడుకునే వెన్నెల కిశోర్ పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. 'మత్తు వదలరా', 'హ్యాపీ బర్త్‌డే' సినిమాలు చూసిన వారికి రితేశ్ కామెడీ స్టైల్, తన చిత్రాల్లోని పాత్రలు ఎంత గమ్మత్తుగా ఉ ంటాయన్నది తెలిసే ఉంటుంది. ఈ 'జెట్లీ' కూడా పూర్తిగా అదే మీటర్‌లో సాగే టిపికల్ కామెడీ కథతో.. చిత్రమైన క్యారెక్టరైజేషన్లతో నిండి ఉ ంటుంది. ఈ కథంతా పూర్తిగా ఓ విమానంలోనే జరుగుతుంటుంది. బ్యాంకింగ్ స్కామ్‌కి పాల్పడిన ఓ బిజినెస్‌మ్యాన్‌ని ప్రాణాలతో చట్టం ముందు నిలబెట్టాలని రా ఏజెంట్స్.. అతన్ని దారిలోనే చంపేయాలని శత్రువులు.. వీళ్లందరి ప్రణాళికల్ని తారుమారు చేసే హీరో పాత్ర.. ఇలా లైన్‌గా చూసినప్పుడు కథంతా ఆసక్తిరేకెత్తించేలా అనిపిస్తుంది.

## బాలయ్యతో సినిమాకు శేఖర్ కమ్ముల యత్నం?



టాకీస్: టాలీవుడ్‌లో కొన్ని కాంబినేషన్ల గురించి మొదట వినగానే ఆశ్చర్యంగా అనిపిస్తాయి. కానీ అవి నిజమైతే మాత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించే అవకాశం ఉంటుంది. ఇప్పుడు అలాంటి అరుదైన కాంబినేషన్ గురించి ఫిల్మ్ నగర్ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. క్లాస్ సినిమాల దర్శకుడిగా పేరొందిన శేఖర్ కమ్ముల, మాస్ హీరో నందమూరి బాలకృష్ణతో సినిమా చేయబోతున్నారనే వార్త ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. శేఖర్ కమ్ముల సినిమాలు అంటే సహజత్వం, భావోద్వేగాలు, సమాజానికి సంబంధించిన అంశాలు ప్రధానంగా కనిపిస్తాయి. 'ఆనంద్', 'గోదావరి', 'హ్యాపీ డేస్' వంటి చిత్రాలతో ఆయన క్లాస్ దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'లీడర్' సినిమా ద్వారా రాజకీయ నేపథ్యంతో కూడిన కథను కూడా బలంగా చూపించారు. మరోవైపు బాలకృష్ణ అంటే హై వోల్టేజ్ యాక్షన్, గంభీరమైన డైలాగ్స్, మాస్ ఎలిమెంట్స్ గుర్తుకొస్తాయి. ఈ ఇద్దరి స్టైల్ పూర్తిగా భిన్నమైనప్పటికీ, అదే ఈ కాంబినేషన్‌పై ఆసక్తిని పెంచుతోంది. ఇటీవల శేఖర్ కమ్ముల కథల ఎంపికలో కొత్త కోణాలను ప్రయత్నిస్తున్నారని టాక్. ఇక బాలయ్య కూడా వరుస విజయాలతో ఫామ్‌లో ఉండటంతో పాటు, కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా సమాజానికి సందేశం ఇచ్చే బలమైన కథలో నటించాలని ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో శేఖర్ కమ్ముల చెప్పిన ఒక పవర్‌ఫుల్ కథాంశం బాలయ్యను ఆకట్టుకుందని చెబుతున్నారు. ఈ సినిమా ఒక పొలిటికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. ఇందులో బాలకృష్ణ ఒక వ్యవస్థను ప్రశ్నించే నాయకుడిగా లేదా సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగే పాత్రలో కనిపించవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. శేఖర్ కమ్ముల భావోద్వేగాల మేళవింపు, బాలయ్య శక్తివంతమైన తెరపైన ప్రెజెన్స్ కలిస్తే ప్రేక్షకులకు ఒక కొత్త అనుభవం లభించడం ఖాయం అని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.